# సూర్య
17వ వసంతంలోకి

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

గురువారం 1 ఫిబ్రవరి 2024 | పేజీలు : 13


## స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 31) : ఎల్.బి.నగర్ నియో జకవర్గంలోని స్థానిక సమస్యలను త్వరి తగతిన పరిష్కరిం చేం దుకు చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మిగతా 2లో

## రోడ్డు యాక్సిడెంట్లను తగ్గించడం.. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత..

**వికారాబాద్ జిల్లా ఎస్పి ఎన్. కోటి రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి 31): రోడ్డు యాక్సిడెంట్లను తగ్గించడం సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ఎస్పి కోటి రెడ్డి అన్నారు. 35వ జాతీయ రహదారి భద్రతా ఉత్సవాల సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బుధవారం ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ అవర్నెస్ ర్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పి కోటి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఆర్టిఎ, ఆర్టిసి, పోలీస్ అధికారులు, వికారాబాద్ పట్టణం లోని కళాశాల, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ ఎన్టీఆర్ చౌరస్తా నుండి ఎంఆర్పి పెట్రోల్ పంప్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సుమారు గంటకు 400 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు బాధ్యత వహిస్తూ తమ పిల్లలకు, చుట్టు ప్రక్కల వారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా స్కూల్, కాలేజ్ లలో ఉపాధ్యాయులు పిల్లలకు రోడ్డు ప్రమాదాలు, రోడ్డు రవాణా విద్య, మైనర్ డ్రైవింగ్ మొదలగు విషయాలపైన అవగాహనా కల్గించాలని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల ద్వారా సంభవించే మరణాలలో ఎక్కువ శాతం ద్వి చక్ర వాహనాలు ప్రమాదాలలోనే ఎక్కువ ఉంటుంన్నాయని వివరించారు. మిగతా 3లో

# సర్పంచ్‌లు గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దారు

- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- పంచాయతీ పాలక వర్గాలను అభినందించిన ఎమ్మెల్యే
- మాదాపూర్, గూడూరు గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే
- ప్రజా సమస్యలను తీర్చకపోతే ప్రభుత్వం ప్రశ్నిస్తాం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 31): గతంలో గ్రామాలలో సమస్యలతో కొట్టుమిట్టాడుతుండువని తెలంగాణ తొలి ముఖ్యమంతి కే సీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతిలో స్వచ్ఛ గ్రామాలు తీర్చి దిద్దాయని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు మండలం మాదపూర్ రూ.27 లక్షలు, గూడూరులో రూ.2.కోట్ల 22 లక్షల రూపాయల నిధులతో స్థానిక సర్పంచ్‌లు మంద సాయిలు, పొలమోని శ్రీలతశ్రీహరి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డిలతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత 5 సంవత్సరాలలో సర్పంచ్‌లు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలలో పల్లెప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి పల్లెలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళారని అన్నారు. కేసీఆర్ ప్రతిష్టాత్మంగా చేపట్టిన పల్లె ప్రగతితో వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, తడిచెత్త పొడి చెత్త సేకరణ, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించడం వంటి కార్యక్రమాలను సర్పంచ్‌లు తూచ తప్పకుండా పాటించి ప్రజలు మన్నలు పొందారన్నారు. 5 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి భవిష్యత్ తరాలవారికి గుర్తుంటుందని అన్నారు. మిగతా 2లో

## చదువు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలి





**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 31): చదువు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి విద్యార్థులకు హితవు పలికారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ప్రేరణ మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలపై తర్ఫీదు, మనోధైర్యాన్ని, వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లచే తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న క్రమంలో భయం, ఉత్సాహం ఉంటుందని తమ లక్ష్యాన్ని సాధించే దిశగా చదువుపై దృష్టి సారించాలన్నారు. మిగతా 3లో




# సర్పంచ్‌లు గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దారు



**మొదటిపేజీ తరువాయి...** దేశంలో తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛ గ్రామాలుగా గుర్తింపు తెచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క గూడూరు గ్రామంలోనే సుమారు రూ.7 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామంటే అభివృద్ధి ఎంత జరిగింది అనేది కళ్లకు కనిపిస్తుందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలలలో మౌళిక వసతులు కల్పించామన్నారు. కార్యక్రమంలో అధికారులు తాహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో వెంకట్రాములు,సీడిపీవో షబానా, ఎంపీపీ మంద జ్యోతిపాండు, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు కాసుల రామకృష్ణారెడ్డి, వరికుప్పల గోవర్ధన్, ఎంపీటీసీలు సురసాని ఎల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఇందిర దేవేందర్,రాములు, సురేష్, మండల అధ్యక్షులు మన్నె జయేందర్,సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, సామ మహేందర్‌రెడ్డి, దామోదర్ గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, పొట్టి ఆనంద్, పాండుగౌడ్, నర్సింహ, పారిజాతం, సామయ్య, దేశం కృష్ణారెడ్డి, డిల్లీ శ్రీధర్, బర్కం వెంకటేష్,తాళ్ళ కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్ చారీ, నవీన్, రవి, అలీ, రామకృష్ణ,

★ ప్రజా సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని సబితారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా నెల రోజుల్లో 2 లక్షల రైతు ఋణమాఫీ చేస్తామని నేటి ఊసే లేదన్నారు. రైతు బంధు ఖాతాలలో జమ కాలేదన్నారు. ప్రజలకు అవసరమైన వాటికో కొట్లాడుతాం సాధించికుంటామని సబితారెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధి ఏమి చేసిందని అడిగే వారు గ్రామాలలోకి వెళ్లి ప్రజలను అడిగితే వారే చెపుతారన్నారు.

# మోడల్ జీపీ క్లస్టర్‌గా కడ్తాల్ గ్రామపంచాయతి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 31):జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డి పిఆర్)ల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామాపంచాయతిల ఏర్పాటులో భాగంగా మణిపూర్, నాగాలాండ్, ఒడిస్సా, పంజాబ్, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్ర వివిధ రాష్ట్రాలకు చెందిన 50 మంది యువతి,యువకులు మెడల్ జీపీ క్లస్టర్ ప్రాజెక్ట్ టీం లీడర్ దిలీప్ కుమార్ పాల్ నేతృత్వంలో కడ్తాల్ గ్రామాపంచాయతిని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల వివరాలు సర్పంచ్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ సొంత ఆదాయ నిధుల వివరాలు, వ్యయాల వివరాలను ఈ సందర్భంగా సర్పంచ్ వారికి వివరించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు, మంచినీటి వసతి ఏర్పాటులో తీసుకుంటున్న జాగ్రత్తలను తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరును, పల్లె ప్రగతి, తెలంగాణకు హరితహారం, ప్రజా పాలన లాంటి కార్యక్రమ వివరాలను వారికి వివరించారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యం వివరాలను తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయతీలకు అందిన నిధుల వివరాలను, వ్యయాలను వివరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామం, స్వయం సహాయక సంఘాల దుకాణాలు, గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు లీడర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో రూపకల్పన చేయబడిన ప్రణాళిక మరియు అభివృద్ధి పనులు మిగతా గ్రామపంచాయతీలకు ఆదర్శవంతంగా నిలిచాయని తెలిపారు. కడ్తాల్ గ్రామపంచాయతీ ఇతర గ్రామపంచాయతీలకు ఆదర్శవంతమైన గ్రామపంచాయతీ అని మోడల్ జీపీ క్లస్టర్‌గా ఎదిగిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో రతన్ రాజ్, బుద్ధ చంద్ర సింగ్, నారాయణ మాలిక్, శ్రీతం కల్త, కుమార్ శుభం, ఉపేందర్,కన్నయ్య, వార్డు సభ్యులు గణేష్, రామచంద్రయ్య, నాయకులు లాయక్ అలీ, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 31): కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాల్లో అకాలమృతికి గురైన నాలుగు కుటుంబాలకు బుధవారం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వైస్ ఎంపిపి ఆనంద్, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహ్మారెడ్డి, సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా కడ్తాల్ గ్రామానికి చెందిన మంగళపల్లి జంగమ్మ, వరికుప్పల రాములమ్మ, పెద్దవేములోని భాయి తండాకు చెందిన రాత్లావత్ చంద్య, రాత్లావత్ సునీతల కుటుంబాలను పరామర్శించి ఆయన ఆర్థిక సహాయం అందజేసి అండగా తామున్నామని భరోసానిచ్చారు. అదేవిధంగా కడ్తాల్ గ్రామానికి చెందిన మంగళపల్లి జంగమ్మ, వరికుప్పల రాములమ్మ కుటుంబాలకు వైస్ ఎంపిపి ఆనంద్ ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయగా పెద్దవేములోనిబావి తండాకు చెందిన చంద్య సునితల కుటుంబాలకు స్థానిక సర్పంచ్ శ్వేతా భూనాథ్ ఒక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, రైతు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి శ్వేతాబునత్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్య నాయక్, వార్డు సభ్యులు చంద్రయ్య, మల్లయ్య, శ్రీను నాయక్, నాయకులు మహేష్, గణేష్ , దాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్ శశాంక

**మొదటిపేజీ తరువాయి...** బుధవారం సమీకృాఎత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక ఎల్.బి.నగర్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్.బి.నగర్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్.బి.నగర్ నియోజక వర్గంలోని స్థానిక సమస్యలు, భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలను తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... ఎల్.బి.నగర్ నియోజక వర్గంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలను చేపడతామని, ఎవరికి అన్యాయం జరగకుండా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం, కందుకూర్ ఆర్డీఓలు అనంత రెడ్డి, సూరజ్ కుమార్, తహసిల్దారులు, పరిశ్రమల జి.ఎం. రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ పోలీసు సిబ్బందిని సన్మానించిన బీజేఎంపీ కార్పొరేటర్ అభ్యర్థి మసూద్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31) : కేంద్ర ప్రభుత్వం నుంచి దేశంలోని ఉత్తమ పోలీసుస్టేషన్‌గా పురస్కారాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ అభ్యర్థి మసూద్ అన్నారు. ఈ మేరకు బుధవారం వారిని కార్పొరేటర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ఉత్తమ పోలీసుస్టేషన్ అవార్డు రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్‌కు రావడానికి కారణమైన ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షహనవాజ్, మీర్జా అజీమ్ బేగ్, మీర్జా ఖదీర్ బేగ్, ఎండీ అజర్, ఖుర్షీద్ ఖాన్, షేక్ ఖాలేద్, మహ్మద్ నసీర్, మీర్జా ఫైరాజ్ బేగ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ గోడపత్రిక విడుదల



ఆమనగల్, మేజర్ న్యూస్ జనవరి 31 : మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో జరిగే జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఫిబ్రవరి 15 16 17 తేదీలలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ కు సంబంధించి గోడపత్రికను ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఎమ్మెల్యే నారాయణరెడ్డి టీపీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ ఎగిరి శెట్టి గోదాదేవి సత్యం మాట్లాడుతూ వాలీబాల్ టోర్నమెంట్ లో భాగంగా మహిళలు, పురుషులు పాల్గొనడానికి అవకాశం ఉందని గ్రామ సర్పంచ్ తెలిపారు. వాలీబాల్ ప్లేయర్స కి ప్రత్యేకంగా సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందిని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెల్గమల జగన్, ఆమనగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మాన్నయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్లు మాజీ ఎంపీటీసీగుర్రం కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు యాక్సిడెంట్లను తగ్గించడం..
## సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి...



హెల్మెట్లు ధరించక పోవడమే ప్రధాన కారణమని, కావున ప్రతి ఒక్క ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఇచ్చిన యెడల వాహనదారుల యజమానులు, మైనర్ల తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత ఉంటుందని, వారిపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పరిమితిని మించి ప్రయాణికులు ఉన్నపుడు ప్రమాదాలు జరిగితే తీవ్రమైన ప్రాణానష్టం జరుగుతుందని, కావున పరిమితిని మించి ప్రయాణికులను, త్రిబుల్ రైడింగ్లు చేయవద్దని కోరారు. మనమందరం రోడ్డు, రవాణా నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదలను తగ్గించుటలో మనవంతు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు, సిబ్బందితో రోడ్డు నిబంధనలు పాటించే విధం గా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్టిఏ అధికారి జోసెఫ్, ఆర్టిసి డిపో మేనేజర్ భక్షి నాయక్, అధికారులు, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పోలీస్ అధికారులు, సిబ్బంది, కళాశాల, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వ, ప్రైవేట్ ఏవైనప్పటికీ చదువుకోవాలి అనే కోరిక గట్టిగా ఉంటే ఏదైనా సాధ్యమేనని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల్లో లక్ష్యం గొప్పదిగా ఉండాలని, చదువుల్లో డిగ్రీలు ముఖ్యం కాదని నైపుణ్యంతో కూడిన విద్య అని కలెక్టర్ తెలిపారు. చదువు విద్యార్థులు దొడ్డిదారిలో పరీక్షలు రాసి ఉత్తీర్ణులైతే భవిష్యత్తులో ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుకున్న విద్యార్థులందరూ పేదరికం నుండి వచ్చిన వారు కాబట్టి చదువుతో మీ భవిష్యత్తును మార్చుకొని మీ వంశ వృక్షంలో ఒక మలుపు దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి విద్యను అభ్యసించేందుకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వ ఎన్నో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, పరీక్షల సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి స్టడీ మెటీరియల్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లు సలహాలు సూచనలను తీసుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, ఎస్సీ, బీసీ, సంక్షేమ అధికారులు ఉమాపతి, వీరానందం, భీమ్ రాజ్ లతో పాటు ఇంపాక్ట్ ఇంటర్నేష నల్ డైరెక్టర్లు కె.రామచంద్రుడు, కె .మాధవి, మహేందర్, శ్రీధర్, పీ.వీ రెడ్డి, వివిధ వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విజయకేతనం కోసం
# కష్టపడిన కార్యకర్తలకు ధన్యవాదాలు : ఎమ్మెల్యే మల్లారెడ్డి



షామిర్ పేట,మేజర్ న్యూస్(జనవరి,31):మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయకేతనం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తాలోని సీఎంఆర్ కాన్వెంషన్‌లో కీసర మండలం, దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీల విజయోస్తావ సభ (కృతజ్ఞత సభ) కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మల్లారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ..

ప్రజలు మూడు సార్లు గెలిపించు కున్నారని, ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ప్రతి కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువనాయకు లు డాక్టర్. భద్ర రెడ్డి, మున్సిపాలిటీ ఛైర్పర్సన్ ప్రణిత శ్రీకాంత్ గౌడ్, చంద్ర రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షు లు సుధాకర్ రెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, తిరుపతి రెడ్డి, కీసర మండలం దమ్మాయి గూడ, నాగారం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, కీసర మండలం సర్పంచ్లు, వార్డ్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- ఎంపీ నిధులను మార్చి నెలాఖరులోపు వినియోగించాలి
- పెండింగ్ పనులు పూర్తి చేయని గుత్తేదారులపై చర్యలు తప్పవు
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,31):జిల్లా వ్యాప్తంగా అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎక్కడ కూడా పనులు అపరిష్కృతంగా లేకుండా చూడాలని, ఈ విషయంలో ఆయా శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనులను చేపట్టాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా ప్రణాళిక అధికారి (సీపీవో) ఎం. మోహన్ రావు తో కలిసి నియోజకవర్గ అభివృద్ధి నిధులు (సీడీఎఫ్), పార్లమెంట్ ప్రాంత అభివృద్ధి నిధులు (ఎంపీ ల్యాడ్స్) క్రుషియల్ బ్యాలెన్స్ డ్ ఫండ్ (సీబీఎఫ్), ప్రత్యేక అభివృద్ధి నిధులు( ఎస్డీఎఫ్)కు సంంధించి జిల్లాలోని రహదారులు భవనాలు (ఆర్ అండ్ బీ ) పంచాయతీరాజ్, అటవీ శాఖ (డీఎఫ్వో), జిల్లా అభివృద్ధి నిధులు, డీడబ్ల్యువో, డీఆర్డీఏ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పోలీసు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయడానికి ఆస్కారముంటుందన్నారు. ఎంపీ ల్యాడ్స్ కు సంబంధించి మార్చి 31వ, తేదీ వరకు పూర్తి చేయాలని ఈ విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని సూచించారు. అలాగే జిల్లాలోని ఆయా



నియోజకవర్గాల అభివృద్ధి నిధులతో పాటు ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్డీఎఫ్) వర్క్స్ సంబంధించి పనులు ఫిబ్రవరి చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ గౌతమ్ దిశానిర్దేశం చేశారు. అంతకు ముందు అధికారులతో అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా పనుల పురోగతిని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

దీంతో పాటు ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి అయ్యాయి? ఇంకా ఎన్ని పనులు ఏఏ స్థాయిలో పెండింగ్ దశల ఉన్నాయి...? పూర్తిగా క్యాన్సల్ అయినవి ఎన్ని? అనే వివరాలను తెలుసుకున్నారు. జిల్లాలో పనులు చేయని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో వేరే వారికి ఆ పనులను అప్పగించడం జరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని అపరిష్కృతంగా ఉన్న పనులను కాంట్రాక్టర్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకునే దిశగా అధికారులు కృషి చేయాని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే మరో పదిహేను రోజుల తర్వాత సమావేశాన్ని నిర్వహిస్తామని ఆ సమావేశం సమయం వరకు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా ఉత్తమ బయో డైవర్సిటీ అవార్డు
# రావడం గ్రామ అదృష్టం : సర్పంచ్ వీర్లపల్లి గీతభాగ్యరెడ్డి

- ఐదేళ్లలో మూడు సార్లు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు అందుకున్న డబిల్ పూర్ గ్రామ పంచాయతీ
- గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు
- సర్పంచ్, వార్డు సభ్యులను సత్కరించిన ఎంపీపీ రజిత రాజమల్లా రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 31) : మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో డబిల్ పూర్ గ్రామంలో రూ.8 కోట్ల నిధులతో అన్ని విధాలుగా గ్రామాభివృద్ధి పనులు చేపట్టామని డబిల్ పూర్ గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీతభాగ్యరెడ్డి అన్నారు. మండలంలోని డబిల్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారంతో సర్పంచి పాలన పదవి కాలం ముగిసినందున మేడ్చల్ మండల ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి దంపతులు గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి గ్రామ వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి మెమెంటోలను అందజేసి గ్రామ అభివృద్ధిలో ప్రతి పనిలో పాలుపంచుకొని అన్ని విధాల సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సుమారు రూ. 8 కోట్ల నిధులతో గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టామని అభివృద్ధి పనులను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉత్తమ బయో డైవర్సిటీ అవార్డు అందుకోవడం మీ సహకారమేనని సర్పంచ్ వీర్లపల్లి గీతభాగ్యరెడ్డి గుర్తు చేశారు. ఇవే కాక ఐదేళ్ల కాలంలో మూడు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను అందుకోవడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ దుడ్డు హేమలత, వార్డు సభ్యులు కొమ్ము శ్రీనివాస్, రేణుక, సత్యనారాయణ గౌడ్, కవిత సుదర్శన్ ముదిరాజ్, రామోదర్ రెడ్డి, సుంచు సరిత, తాళ్ల హరిప్రసాద్, పొట్టి స్వప్న, సార సుజాత గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్లపల్లి రాజమల్లా రెడ్డి, వీర్లపల్లి భాగ్య రెడ్డి, శ్రీరాం రెడ్డి, పెరిక మల్లేష్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు తలారి అశోక్ ముదిరాజ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాష, గోషిక అశోక్, ఉప్పరి శ్రీనివాస్, ఉస్మాన్, యువజన నాయకులు జింకల నరేష్ ముదిరాజ్, సార రాజశేఖర్ గౌడ్,





పానుగంటి ప్రవీణ్ కుమార్, చిన్న, సురేష్, వినోద్, బలరాం చారీ, మనోజ్ యాదవ్, అజయ్ చారీ, రాజ్ కుమార్, కే.రాజ శేఖర్, బి. సత్యనారాయణ ముదిరాజ్లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా. మల్లు రవి





ఆమనగల్లు, మేజర్ న్యూస్, జనవరి 31 : త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లురవి జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఎంపి స్థానాలు గెలుచుకొని సత్తా చాటాలని కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. బుధవారం ఆమనగల్లు మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాకు ముఖద్వారం అయినా కడ్తాల పట్టణంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు కాంగ్రెస్ నాయకులు నేనావత్ రవీందర్ నాయక్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పూల పూలమాలతో సత్కరించారు. సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో తెలంగాణ లో జరిగిన తీర్పే అమలవుతుందని అన్నారు. ప్రజా పరిపాలన ద్వారానే గ్రామీణ ప్రాంతాలు అభివృాఎద్ధి చెందుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీ స్కీములు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ ఎంఏ ఖలీల్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బిక్క నాయక్, పట్టణ అధ్యక్షులు మానయ్య, ఎంపీపీ అనిత విజయ్, జిల్లా కార్యదర్శి కృాఎష్ణ నాయక్, మాజీ అధ్యక్షుడు రాములు, వస్పుల శ్రీశైలం, తాలూకా కార్యదర్శులు అలీమ్, సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు నాజర్, మండల అధ్యక్షులు ఫరీద్, బాబా, ఖాదర్, కరీం, శ్రీధర్ నాయక్, హరిలాల్, మైసయ్య, శేఖర్, మహేష్, కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పర్వతాలు, చందు, రఫీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేడ్‌ను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 31): ఎలిమినేడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృాఎద్ధి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై ప్రజాదానాన్ని దోచుకొని దాచుకున్నారని విమర్శించారు. త్వరలో అవినీతి అక్రమాలను వెలికి తీసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ అశోకవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ సర్పంచ్ గా పదవి చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ పరిపాలనకు సహకరించిన పాలకవర్గానికి అధికారులకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృాఎపేష్, జడ్పిటిసి మహిపాల్, పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

### ఎంపీపీ జాటోత్ నర్మద, జడ్పిటిసి మర్రి నిత్యా రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 31): గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని ఎంపీపీ జాటోత్ నర్మద, జడ్పిటిసి మర్రి నిత్యా రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నర్మద, జడ్పిటిసి నిత్యా రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన వారికి ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యంగా నిధులను విడుదల చేసే క్రమంలో విపరీతమైన జాప్యం కారణంగా సర్పంచులు స్వంత నిధులను వెచ్చించి గ్రామాలను ఆధునికరించారన్నారు. కోవిడ్ మహమ్మారి ఈ ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచులు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ ప్రజలు, పాలకవర్గం సమిష్టి కృషి, అధికారుల సహకారం మూలంగానే పంచాయతీ అభివృద్ధి విజయాలు సాధించామన్నారు. వారందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. భయంకరమైనా కరోనా కాలంలో ప్రజలకు మాస్కులు అందించి తగు జాగ్రత్తలు చెప్పామని అన్నారు. హరితహారం కింద వేలాది మొక్కలు పంపిణీ చేశామని పంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత నిర్వహించామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠదామం, తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరచామని ప్రజలకు సక్రమంగా మంచినీటి సరఫరా అందించామని అన్నారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూశామని అన్నారు. అనంతరం మండల ఏఈ నుండి డీఈ గా పదోన్నతి పొందిన అబ్బాస్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపివో తేజ్‌సింగ్, సూపరింటెండ్ జంగయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి నేతల నిరసన



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 31) ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరాంను ఎమ్మెల్సీగా నియమించడం బీఆర్ఎస్ నేతలకు మింగుడు పడడం లేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ యాలాల మహశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కరికె మల్లేష్, తెలంగాణ జన సమితి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కోదండరాం ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటున్న కేసీఆర్ ఎత్తుగడలను నిరసిస్తూ చేవెళ్లలో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం పాత్ర మరువలేనిదని, ఆయనకు పదవి రాకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. నాయకులు మహేందర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, సత్యనారాయణ, శివకుమార్, శివ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 31): విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. బుధవారం కందుకూరు మండలం గూడూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు.మధ్యాహ్నం భోజనాన్నీ పరిశీలించారు.రెండు జతల యూనిఫామ్ లు,నోట్, పాఠ్య పుస్తకాలపై అరా తీశారు.బాగా చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చే మన ఊరు మన బడి కార్యక్రమానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు శ్రీకారం చుట్టి సత్పలితాలు సాధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర కృషి విజయానికి మార్గం..

### విద్యార్థులకు ప్రేరణ, మార్గనిర్దేశం చేసిన సేవాకుమార్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 31 ) : విద్యార్థిని విద్యార్థులకు నిరంతర కృషి విజయానికి మార్గం అని ప్రముఖ స్పీకర్ శ్రీసేవాకుమార్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలో జీఎమ్ పటేల్ గార్డెన్‌లో విద్యార్థులకు ప్రేరణ, మార్గనిర్దేశం అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులు కాలాన్ని వృదా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. అనంతరం వైస్‌ఎంపిపి రాజేష్ పటేల్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమా శిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, ఉపాధ్యాయులు భోదించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షలో ప్రతిభ కనబర్చాలని అన్నారు. ఈ కార్యక్రమలంలో కొందుర్గు జడ్పిహెచ్ఎస్, గురుకుల పాఠశాల, ఆక్స్‌ఫర్డ్, గీతాంజలి, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## కొందుర్గు మండల సర్పంచులకు సన్మానం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 31 ) : కొందుర్గు మండల పరిధిలోని వివిద గ్రామాల సర్పంచులకు బుదవారం అధికారులు సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ...గ్రామాలలో ఉన్న ప్రజలకు సర్పంచులు ఎంతో మేలు చేశారని అన్నారు. గ్రామాలలో గత ఐదు సంవత్సరాలుగా సర్పంచులు సత్‌మర్గంలో సేవలు అందించారని పేర్కోన్నారు. ప్రజల పట్ల సర్పంచులు బాద్యతయుతంగా మంచి ప్రవర్తినతో నాయం,అంకితబావంతో మెలిగారని పేర్కోన్నారు. ఈ సన్మానకార్యక్రమంలోఎంపిపి పోతురాజు జంగయ్య, వైస్ఎంపిపి రాజేష్ పటేల్, ఎంపిడిఓ ఆంజనేయులు, ఎంపిఓ లాలయ్య,పంచాయితి కార్యదర్శులు, నాయకులు, మల్లేష్‌గౌడ్, జంగీర్, నర్సింగ్‌రావు,తదితరులు పాల్గోన్నారు.

# విరివిగా రుణాలు అందించి పూర్తి లక్ష్యాన్ని సాధించాలి

★ బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సూచన



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః జిల్లాలో అన్ని ప్రాధాన్యత రంగాలకు విరివిగా రుణాలు అందించి పూర్తి లక్ష్యాన్ని సాధించాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిసిసి/ డిఎల్ ఆర్సి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా డిఆర్‌డిఏ, మెప్మా తరపున సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళా సంఘాల సభ్యులకు సూక్ష్మ ప్రణాళికలను సిద్ధం చేసి రూ. 100 కోట్ల రూపాయల చెక్కులను 4వ తేదీ వరకు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వికారాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నందున వచ్చే 5 సంవత్సరాలలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు బ్యాంకర్లు అన్ని ప్రాధాన్యత రంగాలకు విరివిగా రుణాలు అందించాలని అన్నారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా రంగాల అభివృద్ధికి రుణాలు అందించేందుకు పరిశ్రమల శాఖ అధికారి, ఎల్‌డిఎంలు ఫిబ్రవరి మాసంలో లోన్ మేళాలు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రుణాలను ఫిబ్రవరి మాసంతం వరకు అందజేయాలని, లేనిచో బ్యాంకులపై చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యవసాయ రంగానికి 3829.86 కోట్ల లక్ష్యం కాగా, 2240.25 కోట్లు అందించి 58.49 శాతం లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు రూ. 1200.55 కోట్లు లక్ష్యం కేటాయించగా, 392.97 కోట్ల రుణాలు అందజేసి 33.73 లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ప్రాధాన్యత రంగాలకు 6361.52 లక్ష్యం కాగా, రూ. 2663.56 కోట్లు అందచేసి 41.87 శాంతం లక్ష్యాన్ని, అలాగే ప్రాధాన్యతర రంగాలకు 1046.50 లక్ష్యం కేటాయించగా 399.08 కోట్ల రుణాలను అందజేసి 38.13 లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్ పంట రుణాలకు రూ. 1550.00 కోట్ల లక్ష్యం కాగా, 1224.96 కోట్ల రుణాలు అందజేసి 79 శాతం లక్ష్యం సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. పంట రుణాలు 90 శాతంకు తగ్గకుండా లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ బ్యాంకర్లకు ఆదేశించారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 6736.82 కోట్లతో రూపొందించిన ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎల్ డి ఎం రాంబాబు, ఆర్.బి.ఐ/ ఎల్ డి ఓ యస్. గోమతి, నాబార్డ్/ డిడిఎం పీయూష్, డి ఆర్ డి ఓ కృష్ణన్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ లతో కలసి తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగ సంఘం క్యాలెండర్ - 2024ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ అమరేందర్ కృష్ణ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ యండి అక్బర్, కార్యదర్శి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు సి. సతీష్ కుమార్‌లతో పాటు ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శులు, సహాయ అధ్యక్షులు, కార్య నిర్వాహక కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ భేదాలు పక్కన పెట్టీ తాండూరు పట్టణ

# అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలి

★ ప్రజల అవసరాల కోసం నిధులు ఖర్చు చేయాలి

★ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 31)ః రాజకీయ భేదాలను పక్కన పెట్టీ ప్రజల కు ఉపయోగ పడే పనులకే ప్రాధాన్యత ఇచ్చి ప్రతి కౌన్సిలర్ ముందుకు సాగాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరులోనీ కొత్త మున్సిపల్ కార్యాలయంలో బుదవారం నాడు జరిగిన మున్సిపల్ సమా వేశంలోలో అయన పాల్గొన్నారు. మొదటి సరిగా మున్సిపల్ సమావేశంకు హాజరైన ఎమ్మెల్యే మనోహ ర్ రెడ్డిని కౌన్సిలర్స్, అదికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... కౌన్సిల్ సభ్యులు అందరూ గడచిన నాలుగు ఏళ్లు ఏమి జరిగిందనేది పక్కన పెట్టీ మిగిలిన ఒక్క ఏడాదిని వృద చేయకుండా అభివృద్ధి పై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రజలకు అవసరం పడే పనులకే ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి ని సాధించాలని ఆయన చెప్పారు. కౌన్సిల్‌లొ ప్రతి పక్షం మరియు స్వపక్షం రెండు ఉండాలని అన్నారు. మున్సిపల్‌లో అందరూ ఐకమత్యంగా ఉంటే అన్నీ రకాల నిధులతోని ఎంతో అభివృద్ధిని సాధించవచ్చు అని అన్నారు.

అవసరం లేని వాటికి అధిక నిధులు ఎజెండాలో పెట్టారని కొందరు కౌన్సిలర్స్ అడుగగా వాటిని తొలగిస్తామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కౌన్సిలర్స్ కోరిన పనులకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. పెట్టిన పనులకే మళ్ళీ మళ్ళీ నిధులు మంజూరు చేయవద్దని పలువురు కౌన్సిలర్స్ పేర్కొన్నారు. తాండూరు మున్సిపల్ ఛైర్మన్ స్వప్న అధ్యక్షతన సమావేశం జరుగగా సమావేశంలో వైస్ ఛైర్మన్ దీప నర్సింహులుతొ పాటు వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్స్, అదికారులు పాల్గోన్నారు.



## గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

★ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్నిబుధవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... తాండూర్ ప్రాంత అభివృద్ధి తన ధేయం అని, గ్రామాల అభివృద్ధి లో పార్టీలకు అంతీ తంగా పనిచేస్తాను అని కావునా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమలో జడ్పీటీసీ దారా సింగ్, కంద నెల్లి గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మధులత, మాజీ సర్పంచ్ బలరాం, నాయకులు మధు సుధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాంబా పూర్ నారాయణ్ రెడ్డి, జితేందర్ రెడ్డి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మండల స్థాయి క్రీడా సమ్మేళనం ముగింపు

● ముఖ్య అధితిగా పాల్గొన్న తాండూరు డిఎస్‌పి శేఖర్ గౌడ్

● క్రీడా పోటీలను నిర్వహించిన జడ్పీటీసీ దారా సింగ్



పెద్దెముల్, మేజర్ న్యూస్ (జనవరి 31)ః పెద్దేముల్ మండలంలో జడ్పీటీసీ దారా సింగ్ మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించాడు. ఈ క్రీడా పోటీలకు మండలం లోని వివిధ గ్రామాల నుండి క్రీడా కారులు పెద్ద మొత్తమ్ లో పాల్గొని ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తాండూరు డి ఎస్ పి శేఖర్ గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ దారా సింగ్, డి ఎస్ పి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... క్రీడల్లో ఓటమి గెలుపు సహజం అని, చదువులో అయినా క్రీడల్లో అయినా బద్ధకా న్ని వీడి కష్టపడే తాత్వన్ని అలవారుచుకోవాలని, మీ అందరి సహకారం ఉంటే వొచ్చే సంవత్సరమ్ కుడా ఇలాగే క్రీడలు నిర్వహించడం లో తన వొంతు పాత్ర తప్పకుండా ఉంటుందని జడ్పీటీసీ దారసింగ్ అన్నారు. డీఎస్ స్పీ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. దారా సింగ్ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, విద్యార్థులు ఇష్టపడి చదివితే కచ్చితంగా విజయం సాధిస్తారు అని తెలిపారు ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ దారా సింగ్, డీఎస్ స్పీ శేఖర్ గౌడ్, ఎల్లా రెడ్డి, ప్రవీణ్ కుమార్, లొంకా నర్సిములు, డి వై నర్సిములు, శ్రీనివాస్ రెడ్డి, నసీర్, విద్యా సాగర్,



రియాజ్, రవి శంకర్, ఆనంద చారీ, ప్రాధానోపాధ్యాయులు అక్కమా దేవి, శంకర్, పి ఈ టి లు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి

# మైనర్ వివాహిత మృతి



పూడూర్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః ప్రేమించుకున్నాం... అంటూ ప్రేమ వివాహం చేసుకున్న రెండు నెలలకే పురుగుల మందు సేవించి ఓ మైనర్ వివాహిత మృతి చెందింది. చన్గొముల్ ఎస్‌ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం... పూడూరు మండలం మన్నెగూడకు చెందిన అండాలు కూతురు మమత(16) సమీప గ్రామమైన గొంగుపల్లికి చెందిన వెంకటయ్య అనే యువకుడు కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఇటీవలే రెండు నెలల క్రితం కుటుంబీకులను కాదన్నా ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లి చేసుకున్న రెండలల్లోనే ఇద్దరి మద్యన మనస్పర్థాలు వచ్చి గొడవపడ్డారు. దీంతో మమత మంగళవారం రాత్రి పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకుంది. వెంటనే వికారాబాద్ మిషన్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ఈ విషయమై మమత మృతికి భర్త వెంకటయ్యనే కారణమంటూ గ్రామస్తులు చన్గొముల్ పోలీస్ స్టేసన్ ఫిర్యాదు చేశారు.

# రాహుల్ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో..వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయయాత్ర

-పాలమూరు ప్రగతికొరకు 24రోజుల పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వంశీ పాదయాత్ర -రోజుకు 20కిలోమీటర్ల పాదయాత్రతో పార్టీ శ్రేణులతో కలిసి ప్రజల ఇబ్బందులు తెలుసుకోనున్న వంశీచంద్‌రెడ్డి -పాలమూరు పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగురేసి వంశీని గెలిపించాలని ఉపలాటపడుతున్న ప్రజానీకం : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): దేశప్రజల్లో సమగ్రతాభావాన్ని పెంపొందించేందుకు ఆలిండియా కాంగ్రెస్‌కమిటి నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు,ఆలిండియా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయయాత్రకు శ్రీకారం చుట్టినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం పాలమూరు పార్లమెంట్ సెగ్మెంట్‌లోని మక్తల్ నియోజకవర్గం కృష్ణానది తీరం నుండి ఆరంభమైన న్యాయయాత్ర పార్లమెంట్ సెగ్మెంట్‌లోని 7 అసెంబ్లీ స్థానాల్లో రోజుకు 20 కిలోమీటర్ల చొప్పున 24రోజుల పాటు సాగనుందని ఆయన వివరించారు. సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు మాడ్గుల మండలం నుండి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాదయాత్రలో పాల్గొన్నట్లు ఆయన వివరించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్ మాట్లాడుతూ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం సాగునీటి సాధనకు రైతుచైతన్యయాత్రలు చేపట్టి సఫలీకృతులైన వంశీచంద్‌రెడ్డి గడిచిన 10యేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కనీస అభివృద్ధికి నోచుకోని పాలమూరు ప్రాంత అభివృద్ధిని కాంక్షించి పాలమూరు న్యాయయాత్రకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజాసమస్యలపై సంపూర్ణ అవగాహన, పేదల అభ్యున్నతికి నిబద్ధత కలిగిన వంశీచంద్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు ఆయన వివరించారు. వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయయాత్రకు మాడ్గుల మండలం నుండే కాకుండ ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, రేవంత్‌మిత్రమండలి నాయకులు, కాంగ్రెస్ అభిమానులు తరలివచ్చి వంశీచంద్‌రెడ్డి పాదయాత్రను వి.యవంతం చేయాలని భట్టు కిషన్‌రెడ్డి కోరారు. వంశీచంద్‌రెడ్డి న్యాయయాత్రకు మద్దతుగా మాడ్గుల మండలం నుండి తరలినవారిలో జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటిసభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి, పల్లే జంగయ్యగౌడ్, ఉడుతల వెంకటయ్యగౌడ్, కాస శ్రీను, బత్తుల శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లంబాడహక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు నేనావ త్ రాజునాయక్, కార్యవర్గసభ్యులు జఠావత్ లాలునాయక్ తదితరులు ఉన్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడు బాధ్యత

మండల పశువైద్యాధికారి డాక్టర్ రేవతి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 31): సహజ సంపద, పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని మండల పశువైద్యాధికారి డాక్టర్ రేవతి అన్నారు. బుధవారం జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కందుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా పశువైద్యాదికారులు షాహిన్ షేక్, సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు మురళిమనోహర్ చారీ మాట్లాడుతూ... వీధులలో తిరిగేవీధికుక్కలు, పిల్లులు, ఆవులు, తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలన్నారు. హింసకు గురి చేయకుండా త్రాగునీరు అందించాలని, పక్షులకు, జంతువులకు ఆవాసాలైన వృక్షాలను నరకరాదన్నారు. పక్షులు నివసించే ప్రాంతాలలో గాలిపటాలు ఎగురవేయవద్దాన్నారు. పెంపుడు జంతువులకు రోగనిరోధక టీకాలు వేయించాలని సూచించారు. వీధికుక్కనులను చంపడం, వేరే ప్రాంతాలకు తరలించడం చట్టరిత్యానేరమని తెలిపారు.ప్రతి పౌరుడు జంతు హింస చేయకుండా వారికి రక్షించుకునే బాధ్యత ఉందని అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, పరిసరాల ప్రజలకు అవగాహక కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పశువైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి మైళలు..



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 31)ః మణికొండ మున్సిపల్‌లోని బీరప్ప దేవాలయంలో సోమవారం మల్లన్న స్వామి మైళలు తీయడం జరిగింది. ఈ సందర్భంగా బీరప్ప మల్లన్న దేవాలయం కమిటి కురుమ సంఘం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదిన శ్రీ మణికొండ మల్లన్న స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని దర్శన భాగ్యం చేసుకొవాలని అన్నారు. ఈ సందర్భంగా నేడు మైళలు తీయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న చేవెళ్ల పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 31) ః కొండా వెంకటరంగారెడ్డి, కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9నుండి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేవీఆర్ గ్రౌండ్‌లో ప్రారంభమవుతుందని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్ గ్రామస్థాయి క్రికెట్ జట్లకు అవకాశం ఉంటుందన్నారు. పార్లమెంట్ పరిధిలోని చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూర్, రాజేంద్రనగర్,శేరిలింగంపల్లి, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జట్లు పాల్గొంటాయన్నారు. ఈ టోర్నమెంట్ విజేత జట్టుకు రూ.3లక్షలు, రన్నర్ జట్టుకు రూ.2లక్షలు ప్రైజ్‌మనీగా చేవెళ్ల మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రకటించినట్లు నిర్వాహకులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, కిట్టు, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, ఆశోక్, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, వడ్ల ప్రవీణ్‌చారి, ఒగ్గు నవీన్, వడ్డే గణేష్, గుర్రాల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు 984915327, 7893122562, 9849007513లకు సంప్రదించాలన్నారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శిగా మంకాల శేఖర్ రెడ్డి నియామకం



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 31): కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంకాల శేఖర్ రెడ్డిని నూతనంగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో నియమించినట్లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన మంకాల శేఖర్ రెడ్డిని నూతనంగా నియమించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, టిపిసిసి సభ్యులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, సామాన్య ప్రజల అభివృాఎద్ధికై అహర్నిశలు కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పదవికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, అధిష్టానం నాయకులకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కృాఎతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి : నరేందర్‌బాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31) : అభ్యుదయనగర్ కాలనీ రహదారిపై ముఖ్యంగా ట్రై జంక్షన్ వద్ద వాహనాలు అతివేగంతో ప్రయాణిస్తుండటంతో తీవ్ర ప్రాణాపాయ స్థితి నెలకొందని సోషల్ వర్క్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రముఖ పర్యావరణ, సామాజిక వేత్త నరేందర్‌బాబు అన్నారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రమాదాల్లో ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదే సమస్య డాన్ బాస్కో పాఠశాల ప్రధాన మార్గంలో ఉందన్నారు. తల్లిద ండ్రులు తమ పిల్లలను ఉదయం వేళల్లో వదిలి సాయంత్రం మళ్లీ తమ పిల్లలను తీసుకువెళ్తారన్నారు. వేగంగా వస్తున్న వాహనాల వల్ల ఈ రూట్లలో కూడా ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. వీలైనంత త్వరగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాల్లో కమిషనర్ బీ.శరత్‌చంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాపర్టీ టాక్స్, నాన్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్‌టైస్మెంట్ టాక్స్ వసూలు పూర్తి స్థాయిలో చేయాలని సంబంధిత అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ అధికారులు, వార్డు అధికారులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకువెళ్తున్న తుక్కుగూడ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 31): తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాలలోని వైకుంఠధామం పనులను పరిశీలించి, 12వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్‌నుండి 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ మాట్లాడుతూ.... అధికారులు పనులు 40 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు మిగతా పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు తెలుపాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డిఈ యాదయ్య, ఏఈ భార్గవ్ రెడ్డి, నాయకులు జాపాల సుధాకర్, జే పాండు, జె ముఖేష్, భాస్కర్ రెడ్డి, కృష్ణారావు, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రత్యేక అధికారులు సద్వినియోగం చేసుకోవాలి

**★ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎంపీడీవోలు, ఎంపీఓల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా కొత్తగా స్పెషల్ ఆఫీసర్లుగా ఎంపికైన అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్పెషల్ ఆఫీసర్లుగా నియామక ఉత్తర్వులు రేపటి వరకు అందించడం జరుగుతుందని, ఉత్తర్వులు అందిన వెంటనే గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులు, లాగిన్లతో సహా పూర్తి చార్జిని తీసుకోవాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీలలో ఇంతకుముందు పాలకవర్గం నిర్వహించిన పనులన్నీ సక్రమంగా నిర్వహించాలన్నారు. తీసుకొనే ప్రతి నిర్ణయం ప్రజలకు ఉపయోగపడే విధంగా పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రభుత్వ ఆస్తులు నిధులు దుర్వినియోగం చేయకుండా పనులను చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో ప్రతిరోజు నిర్వహించే పారిశుద్ధ్య పనులు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా తదితర పనులను ఆటంకం లేకుండా చేపట్టాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు నిర్వహించాల్సిన పనులు 25 శాతం ఉంటే, క్రింది స్థాయి సిబ్బందితో 75 శాతం పనులు చేయించాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపిఓల సహకారంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని కొత్తగా ఎంపికైన స్పెషల్ ఆఫీసర్లకుకలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్తో పాటు కొత్తగా ఎంపికైన స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ ఎనలేని కృషి

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..
- టీఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 31)ః ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయ సమస్యలు అయినటువంటి సిపిఎస్ రద్దు, పదోన్నతులు, బదిలీలు, 317 భాదిత ఉపాధ్యాయులకు న్యాయం, కేజీబీవీ, ఆశ్రమ సమగ్రశిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమష్యలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయుల సమస్యలను త్వరగా పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి దేవనూరి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు సేవకు రమేష్, చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# కామన్ సెంటర్ సర్వీస్ సేవలు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

**★ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్**



నూతన సిఎస్సి సెంటర్ ప్రారంభిస్తున్న సర్పంచ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 31)ః కామన్ సెంటర్ సర్వీస్ సేవలు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఘనాపూర్ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో నూతన కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్సి) సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం పెట్టే పథకాలు మరియు ప్రజల నిత్యావసరాల ఆన్లైన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి ఇది గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులు కోసం ప్రజల కోసం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్థాపించడం జరిగినది చెప్పారు. బ్యాంకు లావాదేవీలు, ఆధార్ పాన్ కార్డ్ లాంటి సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిసి మోర శ్రీనివాస్, గ్రామ పెద్దలు హనుమంత రెడ్డి, వెంకటయ్య గౌడ్, రాములు, శిరీష రాఘవేందర్ గౌడ్, సత్యమ్మ, శ్రీనివాస్, మొగులయ్య, బీరయ్య, కొండ నర్సింలు, చీపిరి రాములు, వివో చంద్రయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ నూతన సీఐ గోవర్ధనగిరిని కలిసిన అవుశాపూర్ కాంగ్రెస్ నాయకులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 31):ఘట్‌కేసర్ నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గోవర్ధనగిరిని అవుశాపూర్ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కవాడి మాధవరెడ్డి, మేడబోయిన జంగయ్య ముదిరాజ్, కొట్టి సుధాకర్ రెడ్డి, కందకట్ల సందీప్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో నూతన సీఐ గోవర్ధనగిరిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘట్‌కేసర్ నూతన సిఐని కలిసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 31):ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గోవర్ధనగిరిని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ స్టేషన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిన్న, ఉపాధ్యక్షుడు హరీష్ తో కలిసి సిఐని కలిసిన ఆయన శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపి, మహేష్, అరవింద్, శివ, చంటి ఉన్నారు.

## గ్రామాలకు స్పెషల్ అధికారుల కేటాయింపు

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జనవరి 31)ః సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వికారాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. అందులో అత్వెల్లి గ్రామానికి వై శ్రీను (ఎపిఓ), బురాన్‌పల్లికి శ్రీనివాస్ (ఎస్ఆర్ ఆడిటర్), ద్యాచారంకి బాబు సింగ్( ఎంఈఓ), గోదుమగూడకి మహేందర్ (మండల సర్వేయర్), గొట్టిముక్లకి లక్ష్మినారాయణ (ఎంఆర్ఓ),కామారెడ్డి గూడకి అర్చన (ఆర్టికల్చర్), కొటాలగూడ సురేష్ (ఆర్ఐ), మదన్‌పల్లికి ఎం.సత్తయ్య( ఎంపిడిఓ), మైలార్‌దేవరంపల్లికి ఎన్.రవికుమార్ (అసిస్టెంట్ ఇంజనీర్ ఇరిగేషన్), నారాయణ పూర్‌కి నాగరాజు (ఎంపిఓ), పాతూరుకు నరేష్ (ఆర్ఐ), పీలారంకు అనంత్‌రెడ్డి ( అసిస్టెంట్ ఇంజనీరు), పీరంపల్లికి నవీన్( ఇంజనీరింగ్ కల్సల్టెంట్), పెండ్లిమడుగుకు అనిల్‌కుమార్ (ఎఈఓ), పుల్‌మద్దికి సుభాషిని (డిప్యూటీ సిఈఓ), పులుసుమామిడికి జ్యోతి (ఎఓ), రాళ్లచిట్టంపల్లికి కళవతి( ఐసిడిఎస్ సూపర్వైజర్), సర్పంన్‌పల్లి ఎన్. లక్ష్మయ్య( ఎపిఎం), సిద్దులూరు రాజేందర్ రెడ్డి (నయాబ్ తహసిల్దార్), ఎర్రవల్లి వరప్రసాద్ (అసిస్టెంట్ ఇంజనీరు ఇరిగేషన్), జైదుపల్లికి సుశీల (ఐసిడిఎస్ సూపర్వైజర్)లు గ్రామాల ప్రత్యేక అధికారులగా జిలా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అధికారులు నేటి నుండి గ్రామాలకు స్పెషల్ అధికారులు విధులు నిర్వహించనున్నారు.

## గ్రామ ప్రజలను పులబాటలో నడిపించి తనివితీరా చూసి తనువు చాలించాలని ఉంది : వీర్లపల్లి రాజమల్లా రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 31) :డబిల్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారంతో సర్పంచి పాలన పదవి కాలం ముగిసినందున మేడ్చల్ మండల డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ వీర్లపల్లి రాజమల్లా రెడ్డి గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజమల్లారెడ్డి గ్రామాభివృద్ధి విషయంలో మాట్లాడిన అనంతరం 1984-85 సంవత్సరంలో సర్దార్ పటేల్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో తాను రాసిన కవిత్వాన్ని సన్మాన సభ కార్యక్రమంలో ప్రజల మధ్యలో వినిపించారు. ఆయన మాటల్లో నేనేరిగిన మంచి కొంచెం పది మందికి పంచాలని ఉంది. మసిపోయి మసికపడిన మానవత్వానికి అతుకులేసి రంగులద్దాలని ఉంది. అనగారం అనగార్చిన బ్రతుకులు బండబారిన యువతరానికి కొత్త నెత్తురు కుర్చాలని ఉంది. భావి భారత డబిల్ పూర్ గ్రామ ప్రజలను పులబాటలో నడిపించి తనివితీరా చూసి తనువు చాలించాలని ఉంది అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ వీర్లపల్లి రాజమల్లా రెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఇది విన్న అక్కడి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# పిఆర్‌టియు యూనియన్ సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ

**పిఆర్‌టియు మండల యూనియన్ నాయకులు లక్ష్మయ్య పురుషోత్తం రెడ్డి**



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 31)ః తాండూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పిఆర్‌డియు సభ్యులకు తాండూరు మండల పిఆర్టియు శాఖ నాయకులు లక్ష్మయ్య పురుషోత్తం ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలో నని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని అన్ని సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం ఆమె ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మండలంలోని 200 మంది ఉపాధ్యాయులకు పిఆర్టియు యూనియన్ గుర్తింపు కార్డులను అందచేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర జిల్లా నాయకులు బాకరం జైపాల్ రెడ్డి, రాం నరసింహ రెడ్డి, నాగప్ప,నర్సిరెడ్డి,కిష్టప్ప అసోసియేట్ ప్రభాకర్ చారి, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,బాల్ రాజ్ పాల్గొన్నారు.

# హస్నాబాద్ పంచాయతీ కార్మికురాలు

# లక్ష్మికి జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు



ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీతో హస్నాబాద్ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు లక్ష్మీ

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 31): వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని హస్నాబాద్ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు లక్ష్మి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డును అందుకున్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తడి, పొడి చెత్తను వేరు చేయడం, మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నలుగురిని జాతీయ స్థాయి ఉత్తమ అవార్డులకు ఎంపిక చేసింది. అందులో హస్నాబాద్ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మి అవార్డుకు ఎంపికైంది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో ఆమె మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీ.పకీరప్ప మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు లక్ష్మి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డును అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి : జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః మానవ వనరులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆకాంక్షించారు. జిల్లాలో మహిళా సంఘాల ఆర్థిక పురోగతి, సంఘాల పనితీరు, రుణాల సద్వినియోగంపై వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ సమీపంలోని స్త్రి శక్తి భవన్ లో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల మహిళలు వారి ఆర్థిక ఎదుగుదలతో పాటు సామాజిక సమస్యలపై కూడా దృష్టి సారించాలన్నారు.

గ్రామాల్లో మహిళలు, వితంతువుల సమస్యలు, బాల్య వివాహాలను అరికట్టేందుకు, ఆడ మగ తేడా లేకుండా వివిధ సమస్యలపై స్పందించి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అతివేగంగా అభివృద్ధి దశలో పయనించే క్రమంలో వైద్య కళాశాలతో పాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్ ) యూనివర్సిటీ జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతలో భాగంగా మహిళలు వివిధ రంగాల్లో శిక్షణలు పొందే దిశగా విద్యార్హతల జాబితాలను రూపొందించాలని డిఆర్డిఓ కు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కృష్ణన్, అదనపు డి ఆర్ డి ఓ నర్సింలు, డిపిఎం లు రామ్నాథ్ నర్సింలు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు అలివేలు, కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు చేసిన కృషి మరువలేనిది

### ★ జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డి.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డి

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః ఐదేళ్ల పదవి కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువలేనిదని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీత రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎజె ఆర్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచుల పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయా గ్రామాల సర్పంచులకు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన సర్పంచులు తన పదవి నుండి దిగిపోయే ముందు ఇలాంటి సన్మాన కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. ఐదేళ్లపాటు చిత్తశుద్ధితో పనిచేసిన సర్పంచ్‌ల సేవలు ప్రజల్లో గుర్తుండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బి విజయకుమార్, ఎంపీపీ వసంత వెంకట్, వైస్ ఎంపీపీ మానస, ఎంపీడీవో శైలజ రెడ్డి, తాసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి, ఎంపిటిసిల పో రం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు భాగ్దద్, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వివిధ గ్రామాల సర్పంచ్‌లను సన్మానించిన దృశ్యం

# మైనార్టీలను దొంగలుగా చిత్రీకరించడం సరికాదు

### అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మైనార్టీ నాయకులు



జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మకు ఫిర్యాదు చేస్తున్న మైనార్టీ నాయకులు

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 31)ః మైనార్టీల ఓట్లు దొంగ ఓట్లని గ్రామానికి చెందిన కొందరు మా వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడడం సరికాదని జిల్లా అదనపు కలెక్టర్కు ఫిర్యాదు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బుధవారం ఎబ్బనూర్ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మైనార్టీలను కించపరుస్తూ దొంగ ఓట్లని ఫిర్యాదు చేయడం సరికాదని మైనార్టీ నాయకులు అన్నారు. మేము మా తాతల,తండ్రుల నుండి కూడా ఎబ్బనూర్ గ్రామమేనని బతుకుతెరువు కోసం హైదరాబాద్,తాండూర్ వివిధ ప్రాంతాలలో నివసిస్తున్నామని మాకు ఇల్లు, భూమి ఇదే గ్రామంలో ఉందని తెలిపారు.ఐదు కుటుంబాలలో 187 ఓట్లు ఉన్నాయని వాటిని తొలగించాలని తెలపడం సరికాదని అన్నారు.మా ఓటును మా సొంత గ్రామంలో వినియోగించడం తప్పా అని అన్నారు.పంచాయతీ కార్యదర్శి,ఆర్ఐ లపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి మా మైనార్టీలపై అలా వ్యాఖ్యానించి,ఫిర్యాదు చేయడం సరికాదని, మా మైనార్టీల మనోభావాలను దెబ్బతినేలా ఫిర్యాదు చేయడం సరికాదన్నారు.మునుముందు ఇలాంటివి జరిగితే న్యాయపరమైన చర్యల పై మైనార్టీ కమిషన్ ను సంప్రదిస్తామని తెలిపారు. ఫిర్యాదు స్వీకరించిన అదనపు కలెక్టర్ విచారణ జరిపించాలని తహసిల్దార్ ను ఆదేశించినట్లు తెలిపారు.

# కేసీతండాలో మినీ ఫంక్షన్ హాల్

## ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 31): మహేశ్వరం మండలంలోని బుధవారం కేసి తండాగ్రామంలో మినీ ఫంక్షన్ హాల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కెసిఆర్ చలువతో గిరిజన తండాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ స్థలాలు కేటాయించి మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి నేడు నిర్మాణం పూర్తి చేసి వీరికి అందజేస్తున్న సందర్భంగా కెసిఆర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నిరుపేదలు చిన్నపాటి నుంచి అన్ని శుభకార్యాలు ఈ యొక్క హాల్లో జరుపుకోవచ్చని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇట్టి హాల్‌ను భద్రపరచుకోవడం పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునితాఆంధ్యనాయక్, సర్పంచులు మోతీలాల్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 3న ఢిల్లీలో ధర్నా...



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 31) ః మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం-2020 ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 3న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ కోరారు. బుధవారం చేవెళ్లలో పీడీఎస్‌యూ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. విద్యను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. డివిజన్ అధ్యక్షకార్యదర్శులు జైపాల్, శ్రీకాంత్, నరసింహ, ఆశోక్ తదితరులు ఉన్నారు.

# కురుమిద్దలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

- 7.5 కోట్లతో నిధులు మంజూరు
- 5 సం. లలో గ్రామ అభివృద్ధికి కృషి
- సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి
- యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 31): యాచారం మండల పరిధిలో కురుమిద్ద గ్రామంలో పలు అభివృాఎద్ధి పనులకు పల్లె ప్రకృాఎతి వనం. సిసి రోడ్లు వైకుంఠధామం అండర్ డ్రైనేజ్ పనులను 7.5 కోట్ల నిధులతో యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష తోపాటు సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. బుధవారం అనంతరం ఆమె మాట్లాడుతూ కురుమిద్ద గ్రామ అభివృాఎద్ధికి ఎనలేని కృాఎషి చేశానని ఆమె తెలిపారు. సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరియు మండల పరిషత్ నిధులతో గ్రామ అభివృాఎద్ధి కోసం నిధులు తెచ్చి అభివృాఎద్ధి దశలో ముందుకు తీసుకెళ్లాలని ఒక ప్రకటనలో తెలిపారు. సిసి రోడ్లు. డ్రైనేజ్ సమస్యలను. పల్లె ప్రకృాఎతి వనాలు. వైకుంఠధామాలు. స్మశాన వాటికలు. డంపింగ్ యార్డ్ లను అధికారుల సహకాంంతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృాషి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. ఉప సర్పంచ్ నరసింహ. వార్డు సభ్యులు స్వరూప. పంది సుజాత .నీలిరంగి రాములు. బైకని శ్రీనివాస్. మంజుల .భాగ్యమ్మ .విస్లావత్ షాందిని. కో ఆప్షన్ సభ్యులు గొట్టే మల్లేష్. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంజి. ఏఈ ఉస్మాన్. సెక్రటరీ అనిల్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ

## ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 31)ః తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధ వారం తాండూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో తాండూర్ తాసిల్దార్ తారా సింగ్ అధ్యక్షతనలో ఈ కార్యక్రమం నిర్వహించి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి విచ్చేశారు. తాండూరు మండల పట్టణ పరిధిలోని ప్రాంతాలకు చెందిన 253 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలను కచ్చితంగా,ఇచ్చిన మాట తప్పదని గుర్తు చేశారు సీఎం రేవంత్ రెడ్డి మన జిల్లాకు సంబంధించిన వ్యక్తి కావడంతో మన తాండూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించుకుందామని కావాల్సిన నిధులను సమకూర్చుకొని ప్రతి గ్రామాన్ని ప్రతివాడును అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఈ ఎంపీపీ అనిత రవి గౌడ్, వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాంరెడ్డి, తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రీ శ్రీనివాస్, తాసిల్దార్ తారా సింగ్, ఉప తాసిల్దార్ విజయేందర్, ఆర్ఐ రాజారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

# రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలలో తీసుకువెళ్లాలి

## ★ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జి భీం భరత్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు భీం భరత్

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలలో తీసుకుపోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జి పామెన భీంభరత్ అన్నారు. బుధవారం నవాబుపేట మండలంలోని లింగంపల్లి లక్ష్మా రెడ్డి గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...

పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు ప్రతి గ్రామంలో ప్రభుత్వం చేపట్టే ఆరు గ్యారంటీల గురించి వివరించాలని కోరారు. గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల అధ్యక్షుడు వెంకటయ్య , బి-బ్లాక్ అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, మండల అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓగిప్పూర్ నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 31)ః గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు అన్ని వర్గాల వారు సమన్వయంతో కలిసి కట్టుగా ముందుకు సాగాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక సర్పంచ్ పద్మమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. బుధ వారం రూ.20లక్షలతో నిర్మించిన ఓగీపూర్ పంచాయతీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎక్కడా లేని విధంగా ఓగీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించారని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి వంద కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మాధవ్ ఇక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అనిత రవి గౌడ్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జేన్నీ నాగప్ప, పిఎసిఎస్సి చైర్మన్ రవీందర్ గౌడ్, శరన్ బసప్ప, ఎంపీటీసీ శివకుమార్, ఎంపీటీసీ రాజకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేస్త్రి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఉత్తం చంద్,మహేశ్వర్ రెడ్డి, డి వెంకటేశ్వరరావు ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి, ఎంపీ ఓ రతన్ సింగ్ పంచాయతీ కార్యదర్శి అమరేశ్వరి గ్రామస్తులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సర్పంచ్ కొనింటి సురేష్ సేవలు గుర్తించుకోవాలి

## ★ జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః చిన్న కోల్కుంద గ్రామానికి సర్పంచ్ కొనింటి సురేష్ సేవలు గుర్తుంచుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామాన్ని సందర్శించిన సునీతా మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బైండ్ల విజయ్ కుమార్ తో కలిసి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.10 లక్షలతో సైడ్ డ్రైన్ పనులను శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసి, మొదటి సర్పంచ్‌గా ఎన్నికవడం గొప్ప విషయం అని చెప్పారు. పాలన అనుభవం ఏ మాత్రం లేకుండా గ్రామం అభివృద్ధికి సురేష్ తనవంతు కృషిని చేశారని మెచ్చుకున్నారు. గ్రామం పంచాయతీగా మారిన తర్వాత చాలా అభివృద్ధి చెందిందని తెలిపారు. అనంతరం సురేష్ సర్పంచ్ పాలనా గడువు ముగిసినందున శాలువా కప్పి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రణీత్, సుమిత్ర, సంగన్న, అశోక్, రాజు, నర్సింలు, శివకుమార్, లక్ష్మయ్య, రాజయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## ★ ఎంపీపీ వసంత వెంకట్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః మండలంలో ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జడ్పీ వైస్ చైర్మన్ బి విజయకుమార్ ఎంపీపీ వసంత వెంకట్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాల్లో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... పలువురు సర్పంచులు ఎంపిటిసిలు పలు సమస్యల పైన సభ దృష్టికి తీసుకువచ్చారు ఆయా శాఖల అధికారులు అభివృద్ధి పైన సభలో వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. పలు అంశాల పైన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రెడ్డి, తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి, ఎంపీఓ యాదగిరి, వైస్ ఎంపీపీ మానస, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు భాగ్దద్, ఆయా శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

## ★ కోటపల్లి సర్పంచ్ నక్కల విజయలక్ష్మి



సర్పంచ్ పాలకవర్గం సభ్యులను సన్మానించిన గ్రామ ప్రజలు

కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 31)ః సర్పంచుల పదవీకాలం ముగింపు సందర్భంగా వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శిని, పాలకవర్గం సభ్యులందరినీ గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి మాట్లాడుతూ... గడిచిన ఐదు సంవత్సరాల్లో గ్రామ ప్రజలందరికీ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇకముందు కూడా గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో తమ పూర్తి సహకారం ఉంటుందని తమపై ఎంతో నమ్మకంతో గ్రామ ప్రజలు అవకాశం ఇవ్వడం శిరసా వహించి అభివృద్ధి విషయంలో అన్ని రకాలుగా సహకరించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై స్రవంతి, ఆయ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.



# ఆవేదన, అసంతృప్తి మధ్య ముగిసిన సర్పంచ్‌ల పదవీకాలం

- సర్పంచ్‌లను వేధిస్తున్న వైకుంఠధామాలు, రైతువేదికలు, అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు
- ప్రజలకు ఎంతో మేలు చేయాలనుకున్నా..చేయలేకపోయామన్న అసంతృప్తిలో పలువురు సర్పంచ్‌లు
- నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అధికారుల పాలనలోకి గ్రామపంచాయతిలు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, తద్వారా దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్న తలంపుతో 2019 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో గ్రామపంచాయతి సర్పంచ్‌లుగా, వార్డుసభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల పదవీకాలం బుధవారంతో ముగిసింది. తమపై నమ్మకంతో ఓట్లువేసి గెలిపించిన ప్రజల మేలు కొరకు, గ్రామాభివృద్ధికి ఎంతో చేయాలనుకున్నవారు గత ప్రభుత్వం తెచ్చిన 2018 నూతన పంచాయతిరాజ్ చట్టం మూలంగా అనేక ఇబ్బందుల మధ్య ఐదేండ్ల కాలం మొత్తం దిన దినగండంగా గడిపినట్లు పదవీకాలం ముగిసిన పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామాభివృద్ధికిజనాభా ప్రాతిపధికన రావాల్సిన నిధులు విడుదల సకాలంలో కాకపోగా, ప్రజల అవసరాల మేరకు ప్రతి గ్రామంలో చేపట్టిన పల్లెప్రకృతివనం మొదలు డంపింగ్‌యార్డ్‌లు, వైకుంఠధామాలు, వ్యవసాయ క్లస్టర్లలో రైతువేదికల నిర్మాణాలు, గ్రామాలలో సిసిరోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాల వంటి అనేక అభివృద్ధి పనులకు సంబంధించి నేటికి మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లకు రావాల్సిన లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉండడం సర్పంచ్‌లను కుంగదీస్తున్నది. అంతేగాకుండ అనేక వ్యయప్రయాసలకోర్చి కరోనా కష్టకాలంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్‌లు, వార్డుసభ్యులతో పాటు కోఆప్షన్ సభ్యులు సైతం ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వ నిధులతో నిమిత్తం లేకుండా సొంత నిధులు వెచ్చించి ఆదుకున్నారు. దీనికితోడు గత ప్రభుత్వ హాయంలో జిల్లా, మండల అధికారులు గ్రామాలను సందర్శించిన సమయంలో ఈదురుగాలులకు వీధుల్లోకి చెత్త, చెదారం కొట్టుకొచ్చినా సర్పంచ్‌లను బాధ్యులను చేసి సస్పెండ్ చేసిన దాఖలులున్నాయి.అంతేగాకుండ గత ప్రభుత్వ హాయంలో గ్రామాల్లో వీధిలైట్ల కాంట్రాక్టు సైతం ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడం, మిషన్‌భగీరథ పథకం సాగుచూపి స్కీంబోర్‌మోటార్ల మరమ్మత్తులకు గత ప్రభుత్వం ససేమిరా అనడం సర్పంచ్‌లను తీవ్రంగా కృంగదీసినట్లు పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండ కొన్ని గ్రామపంచాయతిలలో సిబ్బందికి నెలనెలా చెల్లించాల్సిన వేతనాలు సైతం సక్రమంగా విడుదల చేయకపోవడంతో ప్రభుత్వ నిధులతో నిమిత్తం లేకుండా ప్రజా అవసరాలకు అనుగుణంగా ఆర్థికంగా ఉన్న పలువురు సర్పంచ్‌లు సొంత నిధులను పంచాయతి సిబ్బంది వేతనాలకు ఖర్చుచేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎంతో మేలు చేయాలన్న తలంపుతో గత సాధారణ ఎన్నికల్లో సర్పంచ్‌లు, వార్డుసభ్యులుగా గెలుపొందడానికి లక్షల రూపాయల ఖర్చుచేసినవారు ఐదేండ్ల కాలంగా ప్రజలకు అనుకున్నంత మేలు చేయలేకపోయామన్న భావనతోనే పదవీకాలం ముగించుకున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగున్న తరుణంలో 2019 సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డుసభ్యులు ఆవేదన, అసంతృప్తి మధ్య తమ పదవీకాలం పూర్తిచేసుకోవడం కొసమెరుపు.

### అభివృద్ధి పనులకు సంబంధించి రూ.10లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి

**భట్టు అనురాధకిషన్‌రెడ్డి – సర్పంచ్, కొల్కులపల్లి**



మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వ నిధులతో నిమిత్తం లేకుండా సర్పంచ్‌గా తాను, ఎంపిటిసిగా తన భర్త భట్టు కిషన్‌రెడ్డి ఎంతో చేశాం. గత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొల్కులపల్లి గ్రామపంచాయతిలో తమ సొంత నిధులే కాకుండ బయటివ్యక్తుల నుండి అప్పుగా తెచ్చి వైకుంఠధామం, రైతువేదికల నిర్మాణాలతో పాటు గ్రామంలో నిర్మించిన అండర్‌గ్రౌండ్‌డ్రైనేజీ నిర్మాణాలు పూర్తిచేసి యేండ్లు గడుస్తున్నా నేటికి 10లక్షల రూపాయల బిల్లులు రావాల్సి వుంది. దీంతో అప్పుల భారంతో పాటు పెండింగ్ బిల్లులు రాక ఆందోళనకు గురవుతున్నాం. ప్రజలకు ఎంతో మేలు చేయాలనుకున్నాం, అయినప్పటికి ప్రభుత్వ నిధులతో నిమిత్తం లేకుండ తమపై నమ్మకంతో ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు అనునిత్యం అండగా వుంటూ వారి సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేశాం. నియంతృత్వ పాలనకు వ్యవతిరేకంగా ఉధ్యమించాలని చూసిన నన్ను జిల్లా అధికారులపై ఒత్తిడి తెచ్చి సస్పెండ్ చేయించినా వెరవకుండ ప్రజల అండదండలతో న్యాయపోరాటంలో గెలిచిన సంతృప్తి ఉంది. సర్పంచ్‌గా తన పదవీకాలంలో కొల్కులపల్లి అభివృద్ధికి సహకరించిన ప్రజలు, పాలకవర్గసభ్యులు, మండల, జిల్లా అధికారులందరికి కృతజ్ఞతలు

### వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రూ.25లక్షలు అందాల్సిఉంది



**రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, సర్పంచ్ – ఇర్విన్**

ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని శివారు గ్రామాలు, తాండాలలో ప్రజలకు మౌలికవసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేశాము. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డుల్లో 40లక్షల రూపాయల సిసిరోడ్లు, 60లక్షల రూపాయల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు, మట్టిరోడ్లపై మొర్రంపోయించి చదునుచేయించడం జరిగింది. అంతేగాకుండ గత కేసిఆర్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన మిషన్‌భగీరథ కృష్ణాతాగునీటితో పాటు ప్రజల తాగునీటి అవసరాలకు అనుగుణంగా తమ గ్రామపంచాయతిలోని 28 స్కీంబోర్లు, 4 త్రీఫేజ్ మోటార్లకు అధికారులు బిల్లులు చేయకున్నా సొంతనిధులు వెచ్చించి ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయించాం. అదేవిధంగా గ్రామపంచాయతిలో పశువుల తాగునీటికై మూడుచోట్ల నీటితొట్ల నిర్మాణాలు చేపట్టడమే కాకుండ ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్ ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం వర్షం నీరు నిలువకుండ ఇంకుడు గుంతల నిర్మాణాలు, మొర్రం పోయించి చదునుచేయించడం జరిగింది. గత ప్రభుత్వహాయంలో ఉన్నతాధికారుల ఆదేశాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఇర్విన్ గ్రామపంచాయతిలో ప్రభుత్వ నిధులతో నిమిత్తం లేకుండా సొంత నిధులు, ఇతరుల వద్ద అప్పుగా తెచ్చి పూర్తిచేసిన రైతువేదిక, వైకుంఠధామం, వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి 25లక్షల బిల్లులు తమకు అందాల్సి వుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌లకు దక్కాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. ఐదేండ్ల పదవీకాలంలో ఇర్విన్ గ్రామాభివృద్ధికై తాము చేసిన కృషిలో భాగస్థులైన ప్రజలు, పాలకవర్గసభ్యులు, మండల అధికారులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు.

## తెలంగాణ స్పీకర్‌ను కలిసిన అబ్దుల్ బారి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి31): తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ భారీ.

## చెరువులో మునిగి యువకుడి మృతి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 31) : చెరువులో మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మంచాల పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రవి నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన నూకం మహేందర్ (26) మంగళవారం తన స్నేహితులతో కలిసి ఈత కొట్టడానికి పిసి తండాలోని ఓ చెరువు వద్దకు వెళ్లారు. ఈత సరదా కోసమని చెరువులోకి దిగిన మహేందర్ ఎంతకీ తిరిగి రాకపోవడంతో మరుసటి రోజు పోలీసులు డీఆర్‌ఎఫ్, గ్రామస్థుల సహకారంతో చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైందని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం సివిల్ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ తెలిపారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి31): యువతి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, ఎర్రకుంట, జమ్ జమ్ కాలనీకి చెందిన మహమ్మద్ జబ్బార్ కు ఐదుగురు కుమార్తెలు,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈనెల 30న సుమారు 5:గంటల సమయంలో తన మూడవ కుమార్తె సాదియా తబస్సుమ్ 21 సంవత్సరాలు. ఇంటిలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్ళిపోయింది. ఆమె గురించి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో వెతికిన ఫలించలేదు.అయితే మంగళవారం ఉదయం తన కూతుర్ని ఏదో ఒక పని విషయంలో మందలించినందుకే ఇంటి నుండి వెళ్లిపోయి ఉండవచ్చని కుటుంబ సభ్యుల అనుమానం. కావున తగు చర్యలు తీసుకోవాలని బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మండల పశువైద్య కేంద్రాన్ని ఏడి కృష్ణయ్య ఆకస్మిక తనిఖీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 31): కందుకూరు మండలంలో కందుకూరు గ్రామ పశువైద్య కేంద్రాన్ని బుధవారం పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ కృష్ణయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. పాడి పశువులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుకుని, పశువులకు మెరుగైన సేవాలను అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పశువైద్య అధికారులు డాక్టర్ రేవతి, డాక్టర్ షాహిన్, డాక్టర్ సంధ్యారాణి, సిబ్బంది వసంత , సామయ్య, జంగయ్య, రమేష్, మాధవి, కదిర్,అప్సర్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ సిపి సంచల నిర్ణయం - నగరంలో 53 మంది ఇన్స్పెక్టర్ల బదిలీలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ నగర పోలీస్ కమీషరేట్ విభాగంలో ఏకంగా 53 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీకి శ్రీకారంచుట్టారు. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సెక్రెటరియేట్ ఇన్‌స్పెక్టర్‌గానునన దోమాట డేబోరాను,ఎమెయిన్ పి.సి.ఆర్.కు,సి.సి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న మీసాల అప్పల నాయుడును సెక్రెటరియేట్ ఇన్‌స్పెక్టర్‌గా,చిలకలగూడ పి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న సరికొండ మట్టం రాజును,సైబర్ క్రైమ్స్‌కు అటాచ్ చేశారు. ఎంజడ్–2లో విధులు నిర్వహిస్తున్న పి. ప్రవీణ్‌ను,చిలకలగూడ పి.ఎస్.కు,లాలాగూడలో విధులు నిర్వహిస్తున్న కొక్కు మధులతను,సైబర్ క్రైమ్స్‌కు,సైబర్ క్రైమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న పల్లే పద్మను లాలాగూడ పి.ఎస్.కు,కాలాపత్తర్‌లో విధులు నిర్వహిస్తున్న పంచద డాలి నాయుడును,సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్‌కు,బహదూర్‌పురాలో డి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న నార్ల శ్రీశైలంను,కాలపత్తర్‌కు,మాదన్నపేట్‌లో విదులు నిర్వహిస్తున్న కొరాణి సునీల్‌ను,ఎస్.బి.కి అటాచ్ చేశారు. మధురానగర్‌లో విధులు నిర్వహిస్తున్న బూరుగు శ్రీనివాస్‌ను,మాదన్నపేట్‌కు,వి.ఆర్.లో విధులు నిర్వహిస్తున్న శిగా మల్లేష్‌ను,టాస్క్‌ఫోర్స్‌కు అటాచ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ సౌత్–ఈస్ట్ జోన్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ సైదాబాబును,ఐ.ఎస్. సదన్‌కు,ఎస్.ఆర్.నగర్‌లో విధులు నిర్వహిస్తున్న పైడి వెంకట రమణ ప్రసాద్‌రావును,కార్‌లోని సి.టి.సి.కి బదిలీ చేశారు. బంజారహిల్స్‌లో విధులు నిర్వహిస్తున్న పోలిశెట్టి సతీష్‌ను,ఎస్.ఆర్.నగర్‌కు,ఐ.టి. సెల్‌లో విధులు నిర్వహిస్తున్న కె.ఎం.రాఘవేంద్రను బంజారహిల్స్ పి.ఎస్.కు,ఆసిఫ్‌నగర్‌లో డి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న దామేరా వేంకటేశ్వర్లును,ఐ.టి.సెల్‌కు అటాచ్ చేశారు. సి.సి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న శ్రీరాం గురుస్వామిని,ఎస్.బి.కి అటాచ్ చేశారు. రాంగోపాల్ పేట్‌లో విధులు నిర్వహిస్తున్న గండే లింగేశ్వర్‌రావును, ఖైరతాబాద్ డి.ఐ.గా,నల్లకుంట ట్రాఫిక్ పి.ఎస్.లో విదులు నిర్వహిస్తున్న గక్కుల నాగరాజును,రాంగోపాల్‌పేట్‌కు,సి.సి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న దొంగారి రాంబాబును,నల్లకుంట ట్రాఫిక్ పి.ఎస్.కు బదిలీ చేశారు. వి.ఆర్.లో విధులు నిర్వహిస్తున్న బండారి శోబన్‌ను,పంజాగుట్ట పి.ఎస్.కు,గాంధీనగర్‌లో విధులు నిర్వహిస్తున్న నునావత్ రవిని,ముషీరాబాద్ పి.ఎస్.కు బదిలీ చేశారు. ఎం.జడ్–2లో విధులు నిర్వహిస్తున్న డి.కె. మహేశ్వర్‌రావును, గాంధీనగర్ పి.ఎస్.కు,తిరుమలగిరిలో విధులు నిర్వహిస్తున్న ఏదులా శేఖర్‌ను,టాస్క్‌ఫోర్స్‌కు,బోరబండలో విధులు నిర్వహిస్తున్న సుంకరి విజయ్‌ను,తిరుమలగిరి పి.ఎస్.కు బదిలీ చేశారు. ఎం.జడ్–2లో విధులు నిర్వహిస్తున్న కె. ఆదిరెడ్డిని,బోరబండ పి.ఎస్.కు, బహద్దూర్‌పురాలో విధులు నిర్వహిస్తున్న దుబ్బ అనిల్‌కుమార్‌ను, సర్వీసెస్ సరెండర్డ్ టు ఐజిపి ఎంజడ్ –2కు,ఎస్.బి.లో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ వాదిత్య బాలగోపాల్‌ను,ఎస్.బి.కి బదిలీ చేశారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.. ● బండవెల్కిచర్ల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ ప్రారంభం


నూతన గ్రామపంచాయతీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 31) గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పరిగి శాసనసభ్యుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని చెప్పారు. పల్లెలను అభివృద్ధి దిశగా సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. దేశంలో అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఉంచేందుకు ప్రభుత్వం ఎరలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మేలైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం ఎంతో గాను కృషి చేస్తుందన్నారు. రాబోయే పార్లమెంటు, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోఎంపిపి సత్య హరిశ్చంద్ర, జడ్పీటిసి రాందాస్ నాయక్, ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కరీం, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, అడ్వకేట్ బాలముకుందం, స్థానిక ఎంపీటీసీ జ్యోతి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాములు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# కుష్టి వ్యాధి రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● మండల వైద్యాధికారి మాధురి
● కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్


కుష్టి వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 31): కుష్టి వ్యాధి రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధి నివారణ, అవగాహన పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా నేటి నుండి ఫిబ్రవరి 13 వతేది వరకు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి కుష్టువ్యాధి లక్షణాలు ఏమైనా ఉన్నాయా అని వారి శరీర భాగాలను పరిశీలించి సర్వే చేయడం జరుగుతుందని చెప్పారు. ముదురు ఎరుపు రంగు మరియు గోధుమ రంగు వర్ణంలో స్పర్శలేని మచ్చలు ఉన్నవో వారిని కుష్టువ్యాధి అనుమానితులుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రత్నలత, సూపర్వైజర్స్ విజయలక్ష్మి, యాదమ్మ, స్టాఫ్ నర్స్ సాజన్, ఏఎన్ఎం జంగమ్మ, చంద్రకళ, అటెండర్ సిరాజ్, పాల్గొన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవలో ఉంటాను

-కాచవాని సింగారం సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి


సర్పంచ్, పాలకవర్గం సభ్యులను సన్మానించిన దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 31): అందరి సహకారంతోనే గ్రామాన్ని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామని కాచవాని సింగారం సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ పంచాయతీ పాలకవర్గం సాధారణ సర్వసభ్య సమావేశం సర్పంచ్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. అనంతరం పాలకవర్గం పదవి కాలం ముగియడంతో పంచాయతీ కార్యలయం ఆవరణలో వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని వివిధ రంగాలలో పలు మార్లు ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడంలో పాలకవర్గం సభ్యులతో పాటు సిబ్బంది, గ్రామస్తుల సహకారం ఎంతో ఉందని గుర్తు చేశారు. పదవి ఉన్న లేకున్నా గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ దపంతులతో పాటు, ఉపసర్పంచ్ చెట్టిపల్లి గీత ముత్యంను, వార్డు సభ్యులను, కోఆప్షన్ సభ్యులను మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, గ్రామంలోని వివిధ కాలనీల అసోసియేషన్ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాయబండి నవీన్, పెరుమాండ్ల సుదర్శన్, మట్ట విష్ణుగౌడ్, రాజగోని మహేష్ కుమార్, కిన్నెర లక్ష్మీ శ్రీ, బండిరాల శ్యామ్, నల్ల అరుణ, నల్ల రజిత, అంబటి సంధ్య, మట్ట లలిత, కోఆప్షన్ సభ్యులు మోటకట్ల భద్రారెడ్డి, వర్కాల అంజనేయులు గౌడ్, బిల్ కలెక్టర్లు శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, విష్ణు, కంప్యూటర్ ఆపరేటర్ బండిరాల శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది సుక్కమ్మ, ఐలమ్మ, నాయకులు చెట్టిపల్లి ముత్యం, కర్రె అశోక్, కిన్నెర జంగయ్య, బండిరాల మధు, చుంచు నవీన్, ముస్తాఫా, వివిధ కాలనీ వాసులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యురాలు కిన్నెర లక్ష్మీ శ్రీ జంగయ్యలకు ఘన సన్మానం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 31) : ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం పంచాయతీ పాలక వర్గం పదవి కాలం ముగియ డంతో బుధవారం గ్రామ 4వ వార్డు సభ్యురాలుగా వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన కిన్నెర లక్ష్మీ శ్రీ జంగయ్యలను సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డితో పాటు వార్డు ప్రజలు, స్థానిక నాయకులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.



# గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అకాడమిక్ ఇన్స్ట్రక్టర్‌ల సమస్యలు పరిష్కరించాలి

●రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో డిటిడిఓకి వినతి పత్రం అందజేత


డిటిడిఓకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 31): గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం డిటిడిఓ కోటాజికి వినతి పత్రం అందించారు. గత 8 సంవత్సరాల నుండి 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతిరోజు ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:45 వరకు విద్యను బోధిస్తూ నైట్ డ్యూటీలు హాలిడే డ్యూటీలు నిర్వహిస్తున్న మాకు గత అకాడమిక్ సంవత్సరాలలో మాకు నెలకు 12000/- రూపాయలతో జీతాన్ని అందించేవారు. ఇప్పుడు నవంబర్, డిసెంబర్ నుండి మాకు థర్డ్ పార్టీ ఔట్సోర్సింగ్ విధానంలో జీవోను పాస్ చేసి ఈఎస్ఐ, పీఎఫ్, జీఎస్టీ అని 12000 రూపాయలలో అన్ని 5000 రూపాయలు ఏజెన్సీ వారు తీసుకొని మాకు నెలకు 7000/- రూపాయలు జీతాన్ని చెల్లిస్తున్నారని చెప్పారు. బిఎడ్, డిఎడ్, టెట్ అర్హత ఉన్న మాకు జీతం తగ్గించకుండా రూ.21000/ జీతాన్ని పెంచి ఇవ్వగలరని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ టీచర్ల అధ్యక్షుడు బాలరాజ్, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి సుజాత, ముఖ్య సలదారుడు పెంటయ్య, గోపాల్,రమేష్, రాములు, రాజు,సువర్ణ అనురాధ, కుల్కచర్ల, కొత్తపల్లి ,బండవెల్లికిచెర్ల, రాంపూర్,తాండూర్,బొంబే స్టేట్,మర్పల్లి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి వీడ్కోలు సన్మానం


పాలకవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం.

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 31): మండలంలోని బషీరాబాద్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులకు బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూదూరు ప్రియాంక శ్రవణ్, దంపతులను, ఉప సర్పంచ్ పర్వీన్ బేగం అబ్దుల్ రజాక్, దంపతులను, వార్డు సభ్యులను గ్రామపంచాయతీ కార్యదర్శి జయకర్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్. పూదూరు ప్రియాంక శ్రవణ్, మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడేలా సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె తెలిపారు. అనంతరం సర్పంచ్ దంపతులు తమ పదవి కాలంలో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన అంగన్వాడీ టీచర్లను, ఆశా కార్యకర్తలను, మహిళా సంఘాల వివో ఏ లను, పంచాయతీ పారిశుధ్య, ఇతర సిబ్బందిని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జయకర్‌అంజమ్మ, ధన్ను రాథోడ్, మంగ్లీ బాయ్, దుర్గా గౌడ్, షబానా బేగం, రాజేశ్వర్ రావు, ఎండి మహమూద్, రషీదా బేగం, మదిన సిద్దార్థ్, అంబికా గౌడ్, కె ఆర్తి గౌడ్, ఎం విష్ణు, రాణి జాదవ్, పంచాయతీ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హన్మాపూర్‌కు చెందిన ఎల్లమ్మకు స్టాఫ్ నర్స్ ఉద్యోగం

## • ఉద్యోగ నియమక పత్రాన్ని అందుకున్న ఎల్లమ్మ



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 31): తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్ గ్రామానికి చెందిన రేషన్ షాపు డీలర్ శ్రీనివాస్ సతిమనికి ప్రభుత్వ స్టాఫ్ నర్స్ ఉద్యోగం లభించింది. ఈ మేరకు హైద్రాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలో బుధవారం నాడు జరిగిన ఒక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాఫ్ నర్స్ ఉద్యోగ పత్రాన్ని అందజేశారు. ఎల్లమ్మ 6వ జోన్ కింద మొదటి ర్యాంకు సాధించింది. కొన్నేళ్ల నుంచి ఈమె ఔట్ సోర్సింగ్ కింద ఉద్యోగం నిర్వహిస్తుంది. ఎట్టకేలకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడంతో ఈమెకు కూడా అందులో ఉద్యోగం లభించింది. దింతో హన్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు నేతలు,ప్రజలు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# నాగి శెట్టి పల్లి పంచాయతీ పాలక వర్గానికి వీడ్కోలు

శామీర్పేట, మేజర్ న్యూస్ (జనవరి 31) : సర్పంచ్ పదవి పూర్తి అవడంతో పాలక వర్గానికి వీడ్కోలు తెలపడం జరిగింది. బుధవారం మూడు చింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గము ఐదు సంవత్సరాలు పూర్తి ఆయన సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం చేసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించిన ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి, ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జగన్ గూడ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయత్ సెక్రటరీ సూచిత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేను సర్పంచ్‌గా విధులను నిర్వర్తిస్తే నా భర్త భాగ్యరెడ్డి నా బాధ్యతలను నిర్వర్తించారు

## : డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ గీతాభాగ్యారెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 31) : నా పేరు గీతాభాగ్యారెడ్డి నా పేరులో ఉన్న అర్థం సర్పంచ్ గా విధులను నేను నిర్వర్తిస్తే నా భర్త భాగ్యరెడ్డి నా బాధ్యతలను నిర్వర్తించారు. నేను ఇచ్చిన హామీల విషయంలో నా పక్కనే ఉంటూ గ్రామ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి నా భర్త నాకు సహకరించారు. నా భర్త సహకారంతో నేను డబిల్ పూర్ సర్పంచ్ గా గీతాభాగ్యరెడ్డి అనే పేరు నా జన్మకు సార్ధకమయింది. నేనెప్పుడూ పదవిలో ఉన్నా పదవిలో లేకున్నా గ్రామ ప్రజలకు నా తుది శ్వాస వరకు అందుబాటులో ఉంటాను.

# అనుమాన స్పదంగా యువకుడు ఆత్మహత్య

**మర్పల్లి యస్.ఐ శ్రీధర్‌రెడ్డి.**



మర్పల్లిమేజర్‌న్యూస్ (జనవరి31)మర్పల్లి మండలంలోని ఘనాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు అనుమాన స్పదంగా ఆత్యహత్యచేసుకున్నట్లు యస్.ఐశ్రీధర్‌రెడ్డి తెలిపారు. యస్.ఐ,కుటుంబికులు తెలిపిన వివరాల ప్రకారంమండలోని ఘనాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి రమేశ్(32) అనుమాన స్పదంగా దూలానికి ఉరివేసకుని ఆత్మహత్యచేసుకున్నట్లు తెలిపారుర మేశ్భా ర్యపురుడు పోసుకోవడంకోసం తన తల్లిగారి గ్రామమైనా కర్నాటక రాష్ట్రం శివరాపూర్‌కు వెళ్ళిందని మంగళవారం తమ కుమారులతో కలసి భోజనం చేసి తన పెద్దకుమారుడు పక్కగదిలో పండుకోగా తము మరో గదిలో పండుకున్నామని మృతుడి తల్లి నర్సమ్మతెలిపింది ఉదయం ఎంతకు లేవకపోవడంతో తనచిన్నకుమారుడైన అడివప్ప తలుపు సందులోంచి చూడగా దూలానికి తాడుతో ఉరివేకున్న దృశ్యకనబడడంతో మాపక్కవారికి సమాచారం ఇచ్చామని ఆర్థిక,కారనాల,లేక ఇతరకారనాల పరిశీలించిన్యాం చెయాం చేయాలాని మృతుడి తల్లి నర్సమ్మఫిర్యాదుమెరకు కేసునమోదు చేసుకునిధర్యాప్థ చేస్తున్నట్లు యస్.ఐ తెలిపారు.

# దొంగిలించిన ఫోన్లు సాంకేతికతో స్వాదీనం

**మర్పల్లి యస్.ఐ శ్రీధర్‌రెడ్డి**



సెల్‌ఫోన్లను అందిస్తున్న దృశ్యం

మ్పల్లి మేజర్‌న్యూస్ (జనవరి31)వివిధ కారనాల చేత సెల్‌ఫోన్లు పొగొట్టుకుని మర్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సాంకేతిక పరిజ్ఞానంతో సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకున్నట్లు మర్పల్లి యస్.ఐ శ్రీధర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దార్గుపల్లి ,భూచన్‌పల్లి,పంచలింగాల్ గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు సంబందించిన ఫోన్లు పోగొట్టుకోవడంతా వాటిని స్వాదీనం చేసుకొని ఆయా వ్యక్తులకు అందివ్వడంతో వారు కృతజ్ఞతలు తెలిపినట్లు యస్.ఐ తెలిపారు.

# టీఎస్ యుటిఎఫ్ నూతన మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక





కుల్కచర్ల రూర ల్, మేజర్ న్యూ స్ (జనవరి 31): కుల్కచర్ల మండల టిఎస్ యూటీఎఫ్ నూ తన కార్యవ ర్గాన్ని మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల ముజాహిద్ పూర్‌లో టిఎస్ యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన టిఎస్ యూటీఎఫ్ కుల్కచర్ల మండల శాఖ సర్వసభ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షుడిగా ఉప్పరి రమేష్(పిఎస్.రాంపూర్), ప్రధాన కార్యదర్శిగా దేవనూర్ వెంకటేష్(జడ్పీహెచ్ఎస్ ముజాహిద్ పూర్),గౌరవాధ్యక్షుడిగా సేవకు రమేష్(జడ్పీహెచ్ఎస్ సాల్విడ్)ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పరి రమేష్,దేవనూర్ వెంకటేష్ మాట్లాడుతూ... విద్యారంగ అభివృద్ధికి,ఉపాధ్యాయ,సమస్యల కోసం మండల విద్యాశాఖ-అధికార బృందంతో కలిసి సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తామని ఉద్యోగుల ఆకాంక్షల మేరకు నూతన కమిటీ ఉపాధ్యా యులందరికీ సభ్యులకు అండగా ఉంటామని తెలియజేశారు.

**ఫిబ్రవరిలో... మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో**

# సదరం క్యాంపులు

## డిఆర్డీఏ అధికారిణి పద్మజ రాణి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి, 31):ఫిబ్రవరి నెల5, 22 తేదీలలో చెవులు వినిపించని వారికి, 15,29 తేదీలలో మతి స్థిమితం లేని వారికి మేడ్చల్ జిల్లాలోని, మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సదరం క్యాంపుల ను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీ ణాభివృద్ధి అధికారిణి పద్మజా రాణి బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని దివ్యాంగులు తమ సమీపంలోని మీసేవ కేంద్రాలలో నేడు 1న,ఉదయం గం. 9.30 ని.ల నుంచి స్లాట్స్ అందుబాటులో ఉంటాయని, ఆధార్ కార్డ్, ఫోటో, స్లాట్ బుక్ చేసుకున్న రశీదు, మెడికల్ రిపోర్ట్స్ తో నిర్ణయించిన తేదీలలో మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆ సుపత్రిలో నిర్వహిస్తున్న సదరం క్యాంపుకు హజరు కావాలని ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

# గీతభాగ్య రెడ్డి సేవలు మరువలేనివి

## : జింకల నరేష్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 31) :మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ గ్రామంలో రూ.8 కోట్ల నిధులతో గ్రామంలో సకల సౌకర్యాలు కల్పించి మండలంలోనే కాదు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు కాదని డబిల్ పూర్ గ్రామ పంచాయతీకి మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ గాంధీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ఉత్తమ బయో డైవర్సిటి అవార్డు తీసుకురావడం సర్పంచ్ గీతాభాగ్య రెడ్డికే దక్కిందని బీఆర్ఎస్ పార్టీ గ్రామ యువజన అధ్యక్షుడు జింకల నరేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నేటితో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల నియామకం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 31): తాండూరు మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం నేటితో ముగడంతో శుక్రవా రం నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లాడిచ్చినట్లు సమాచారం ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారులు అల్లాపూర్, ప్రత్యేక అధికారి రతన్ సింగ్, అంతారం తాండ సూపర్డెంట్ జరినప్ప, అంతారం డిప్యూటీ తాసిల్దార్ విజయేందర్, బెల్కటూర్ ఆర్అండ్బి డిఈ శ్రీనివాస్, చంద్రవంచ రెవిన్యూ అధికారి బాల్ రాజ్, చెంగేష్పూర్ పంచాయతీ రాజ్ ఏఈ నందిని రెడ్డి, సింగల్ నర్సా నాయక్ ప్రధానోపాధ్యాయులు, చింతామణి పట్టణం ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, చిట్టి ఘనపూర్ ఏ ఈ ఓ శ్రీనివాస్, వీరిశెట్టిపల్లి పుల్లారెడ్డి ఆరోగ్యశాఖ, ఎల్మా కన్య ఎంఈఓ వెంకటయ్య, జినుగుర్తి డి హెచ్ ఎస్ ఓ చక్రపాణి, గోనూర్ రజిత ఏవో, గౌతాపూర్ డి ఈ వెంకట్రావు, గుండ్ల మడుగుతాండ ఐ సి డి ఎస్ అధికారి గీత, గుంత బాచుపల్లి ఏ ఈ ఓ లక్ష్మణ్, ఐ నెల్లి శ్రీశైలం దబ్బులు హెచ్ ఓ, కరణ్ కోట్ తాసిల్దార్ తారా సింగ్, ఖాజాపూర్ శివకుమార్ ఏఈఓ, కోట బాస్ పల్లి ఏ ఈఈ సాయిబన్న, కొత్లాపూర్ రమేష్ డి ఈ ఈ, మల్కాపూర్ నిజానంద్ వెటర్నరీ డాక్టర్, మిట్ట బాస్ పల్లి మిషన్ భగీరథ ఏఈఈ, ప్రతిభ,నారాయణపూర్, సుధీర్ కుమార్, ఓగిపూర్ సుదర్శన్ రెడ్డి ఎంపీడీవో, పర్వతాపూర్ ఏ ఈ ఓ దుర్గాదేవి, రాంపూర్ మీది తాండ ఆర్ ఐ రాజారెడ్డి, సంగం కలాం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి ప్రణీత్, సంకి రెడ్డి పల్లి ఐ సి డి ఎస్ అధికారి సంగమేష్, సిరిగిరి పేట్ రేణుక లక్ష్మయ్య సిడిపిఓ, ఉదండాపూర్ మల్లికార్జున్ ఆర్టికల్చరల్, వీరారెడ్డిపల్లి గోవింద్ హాస్టల్ వార్డెన్ లను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్లు సమాచారం.

# అందరి సహకారంతోనే గ్రామం అభివృద్ధి

## – ఘణపూర్ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి



సర్పంచ్, పాలకవర్గం సభ్యులను సన్మానించిన దృశ్యం.

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(జనవరి 31) : గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు నడపించడంలో సహకరించిన పంచాయతీ సభ్యులకు, సిబ్బందికి గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాధాలని, ఐక్యతతో ముందుకు సాగినప్పుడే గ్రామం అభివృద్ధి సాధ్యమైతుందని ఘణపూర్ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి అన్నారు. ఘట్కేసర్ మండలం ఘణపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవి కాలం ముగియడంతో బుధవారం పంచాయతీ కార్యదర్శి సునీత ఆధ్వర్యంలో సర్పంచ్ గోపాల్రెడ్డితో పాటు పాలకవర్గం సభ్యులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం అయిన దాతలకు, పాలకవర్గం సభ్యులకు, గ్రామ ప్రజలకు, సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవి కాలం ముగిసిన ప్రజా సేవలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గట్టగళ్ళ రవి, ఉపసర్పంచ్ వేముల పరమేష్ గౌడ్, వార్డు సభ్యులు చిలుగూరి భాస్కర్, వేముల పద్మ, గుగులోత్ కాంతమ్మ, పద్యా పవన్ నాయక్, వేముల శోభ, వేముల శ్వేత, కో ఆప్షన్ సభ్యులు వట్టి ఇన్నారెడ్డి, నానావత్ సురేష్ నాయక్, పైళ్ళ లత రెడ్డి, నాయకులు వేముల సత్తయ్య గౌడ్, వేముల మహేశ్వర్ గౌడ్, వేముల శంకర్ గౌడ్, గుగులోత్ సుమన్ పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన

## ముగిసిన సర్పంచుల పాలన

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 31): పరిగి మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. మొత్తం 37 గ్రామ పంచాయతీలకు 15 మంది గెజిటెడ్ అధికారులను ప్రభుత్వం నియమించింది. మిగతా గ్రామ పంచాయతీలలో ఇతర హోదా కలిగిన నాన్ గెజిటెడ్ అధికారులను నియమించింది. ప్రభుత్వం అధికారికంగా నేడు లిస్ట్ ప్రకటించి వెంటనే ప్రత్యేక అధికారులుగా విధుల్లో చేరనున్నారు.

గ్రామ పంచాయతీల వారిగా ప్రత్యేక అధికారుల వివరాలు:

01. బర్కత్ పల్లి – చంద్రకళ (ఏఈఓ).
02. బసిరెడ్డి పల్లి – డాక్టర్ అంకం రాజు ( ఏడీ– పశుసంవర్ధక శాఖ– గెజిటెడ్ అధికారి).
03. చిగురాల్ పల్లి – మల్లికార్జున్ ( ఉప తహసీల్దార్).
04. చిట్యాల్ – దయానంద్ ( ఎంపీఓ – గెజిటెడ్ అధికారి).
05. గడిసింగపూర్ – వై. జయంతి ( హార్టి కల్చర్ అధికారి – గెజిటెడ్ అధికారి).
06. గోవిందపూర్ – హరికృష్ణ ( సర్వేయర్).
07. హీర్య నాయక్ తాండా – ప్రతిభ ( ఏఈఓ).
08. ఇబ్రాహీంపూర్ – డి ఎస్. లక్ష్మి కుమారి ( ఏడి– అగ్రికల్చర్– గెజిటెడ్ అధికారి).
09. జాఫర్ పల్లి – కవిత ( జూనియర్ అసిస్టెంట్).
10. కాడ్లాపూర్ – రమేష్ ( జూనియర్ అసిస్టెంట్).
11. ఖుదావంద్ పూర్ – జె. మహేందర్ ( సీనియర్ అసిస్టెంట్).
12. లక్నాపూర్ – రాములు ( సీనియర్ అసిస్టెంట్).
13. లక్ష్మిదేవీ పల్లి – నవీన్ ( రెవెన్యూ ఇన్స్పెక్టర్).
14. మదారం – సుభాష్ ( జీ హెచ్ ఎం – గెజిటెడ్ అధికారి).
15. మల్కాయ పెట్ తాండ – అంజయ్య ( సీనియర్ అసిస్టెంట్).
16. మిట్టకొడుర్ – ఆనంద్ రావు ( తహసీల్దార్ – గెజిటెడ్ అధికారి).
17. నారాయణ పూర్ – శ్రీనివాస్ రెడ్డి ( ఏ పీ ఎం).
18. నర్సయ గూడ – మల్లప్ప ( బీట్ ఆఫీసర్).
19. నస్కల్ – ఎం. ఆంజనేయులు (జీ హెచ్ ఎం– గెజిటెడ్ అధికారి).




20. నజీరా బాద్ తండా – విజయలక్ష్మి( ఏఈఓ).
21. పేట మాదారం – జె. వేణు ( జూనియర్ అసిస్టెంట్)
22. పోల్కం పల్లి – శేషగిరి శర్మ ( ఎంపిడీఓ – గెజిటెడ్ అధికారి).
23. రాఘవ పూర్ – హన్మయ్య ( జూనియర్ అసిస్టెంట్).
24. రంగం పల్లి – ఇర్ఫాన్ ( డిఈఈ – గెజిటెడ్ అధికారి).
25. రంగాపూర్ – రామకృష్ణ ( వీఏఎస్ – గెజిటెడ్ అధికారి).
26. రాపోల్ – (ప్రభాకర్ రెడ్డి – ఏ ఓ – గెజిటెడ్ అధికారి)
27. రావుల పల్లి – శశాంక్ రావు ( ఏఈఓ).
28. రుక్కుంపల్లి – ఉషా ( ఏపిఓ).
29. రూప్ సింగ్ తండా – శ్రీనివాస్ ( డిప్యూటి తహ సీల్దార్).
30. రూప్ ఖాన్ పెట్ – బాబు మోజేస్ – ( ఈడి – ఎస్సీ కార్పొరేషన్ – గెజిటెడ్ అధికారి).
31. సాలిప్పల బాట తండా ( అసిస్టెంట్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ – గెజిటెడ్ అధికారి).
32. సొండేపూర్ – కే. నిర్మల ( ఐసి డిఎస్ సూప్రవైజర్).
33. సుల్తాన్ పూర్ – రమాపతి ( జీ హెచ్ ఎం – గెజిటెడ్ అధికారి).
34. సయ్యద్ మల్కాపూర్ – శివకుమార్ ( జూనియర్ అసిస్టెంట్).
35. సయ్యద్ పల్లి – సుబ్రమణ్యం ( డి ఈ ఈ – గెజిటెడ్ అధికారి).
36. తోండపల్లి – నీలవేణి( ఐసిడిఎస్ సూప్రవైజర్).
37. యాబాజి గూడ – చంద్ర మోహన్ ( రెవెన్యూ ఇన్స్పెక్టర్)

# డిసిఎంఎస్ కేంద్రంలో ఎరువుల విక్రయం

## మండల వ్యవసాయధికారి ప్రభాకర్ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (జనవరి 31): పరిగి పట్టణంలోని మార్కేట్ యార్డులో కొనసాగుతున్న ఎరువుల కేంద్రాన్ని తాత్కాలికంగా భాహార్ పెట్లో ఉన్న ప్రభుత్వ సివిల్ సప్లై డిసిఎంఎస్ గోదా ము దుకాణ సముదాయానికి మార్చినట్లు పరిగి మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని డిసి ఎం ఎస్ గోదాంలో ఎరువుల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎరువుల కేంద్రాన్ని వద్ద సివిల్ సప్లైస్ కాంప్లెక్స్కు తాత్కాలికంగా మార్చబడినట్లు తెలిపారు. రైతులు విషయాన్ని గమనించాలని ఇక్కడే ఎరువుల కోనుగోలు చేసుకోవాలని సూచించారు. రైతులు ఎరువుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# దర్గా ఉర్సు ఉత్సవాల గంధోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



శ్రీ గీతాజ్ఞాన గురుభక్త మండలి ఆధ్వర్యంలో వజ్రోత్సవాలు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 31): కొడంగల్ పట్టణంలోని మక్కా మస్జిద్ లో మైనారిటీ నాయకులు ఉర్సు ఉత్సవాల గంధోత్సవం పోస్టర్ను ఆవిష్కరించారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ నియోజకవర్గంలోని పెద్దాపూర్ జాకీర్నగర్ లోని హజ్రత్ సోఫి మాజీద్ పాష ఖాద్రీ రహమతుల్లా అలైహి దర్గా ఉర్సు గంధోత్సవాల పోస్టర్ను మాజీ ఉప సర్పంచ్ ఎస్.ఎం.గౌసన్, మైనారిటీ నాయకులు ఆసిఫ్ఖాన్, నయీమ్, హాఫీజ్ కరీం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈనెల 3 నుంచి 6 వరకు ఉర్సు ఉత్సవాలు కొనసాగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వసీం, షాకీర్, రహమత్ఖాన్, ఆమేర్ఖాన్, యూసుఫ్, అబ్దుల్ ఖాదర్, ఖాసీం, హాశమ్, జహంగీర్, హాదీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గీతాజ్ఞాన గురుభక్త మండలి ఆధ్వర్యంలో వజ్రోత్సవాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 31): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం చిలుముల్మైలారంలో శ్రీ గీతాజ్ఞాన గురుభక్త మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీశ్రీశ్రీ జగద్గురు రాములు (నంబి) 75వ వజ్రోత్సవాలను నిర్వహించారు. వజ్రోత్సవాల్లో భాగంగా శాంతియజ్ఞం, గీతాయజ్ఞం, భక్తి ప్రవచనాలను శ్రీశ్రీశ్రీ సద్గురు రామబ్రహ్మానంద స్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అదే విధంగా సాయంత్రం కొడంగల్ నవీన ఆదర్శ కాన్వెంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ప్రతిభ కనబర్చి భక్తులను ఆకట్టుకున్నారు. విద్యార్థులకు శ్రీ గీతాజ్ఞాన గురుభక్త మండలి ఆధ్వర్యంలో మెమోంటోలు అందించారు. చివరి రోజు గురువారం శాంతియజ్ఞం, గీతాయజ్ఞం, గీతాపారాయణం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# నేడే మండల సర్వసభ్య సమావేశం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 31): మండలంలోనీ మండల పరిషత్ ఆవరణలో సర్వసభ్య సమావేశం ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. ఉదయం 11.30నిమిషాల కు నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి కోడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కావున సంబంధిత ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.